


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 101 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 12, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కూల్చివేతపై కొట్లాట











- అణచివేతే ఆఖరి మార్గమా
- ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోలేకపోతున్న ప్రభుత్వం
- అక్కడే ఇల్లు కట్టించాలని మొండి పట్టుబడుతున్న ఉద్యమకారులు
- వెలుగుమట్ల పేదల ఇండ్లు కూల్చివేతపై పోటేత్తుతున్న ఉద్యమాలు
- ప్రభుత్వం పేదల ఇండ్లను ఎందుకు కూల్చారో ఇప్పటికీ సమాధానం లేదు
- వెలుగుమట్ల ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయి
- మెరుగైన అభివృద్ధి అంటే పేదల ఇండ్లు కూల్చడమేనా
- హద్దుమీరి ప్రవర్తిస్తున్న వెలుగుమట్ల పోలీసులు
- జర్నలిస్టుల, ఉద్యమకారులపై బలుపు చూపిస్తున్న అధికారులు
- ఖమ్మం మంత్రుల పదవులు ఎల్లకాలం ఉంటాయా
- అణచివేత దారులకు కూడా ఇదే గతి పడుతుంది ఖబర్దార్
- మంత్రులకు సోయలేదు ప్రభుత్వానికి పేదరికంపై ప్రేమ లేదు
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పేదలకు అన్యాయం జరుగుతున్న చోట ఉద్యమాలు ఉవేత్తిన ఎగిసిపడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ గర్వంగా చెప్పారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలోని భూదాన్ భూములలో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను అకారణంగా కూల్చివేసారని మంత్రులపై తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండగా నిరుపేదలు భయభ్రాంతులకు గురవుతుండగా వాళ్లకు అండగా నిలవాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఉద్యమ సంఘాలు ఉద్యమ పార్టీలు ప్రభుత్వానికి వ్యతిరేకమైన నినాదాలతో వ్యతిరేకమైన పోరాటాలతో ఖమ్మం జిల్లాను ఉద్యమాల కేంద్రంగా మార్చేసి బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు ఆపేది లేదంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న మన తొలి వెలుగు రఘు, డాక్టర్ పృధ్వీరాజ్ ,జర్నలిస్టు చిలుక ప్రవీణ్, ఇలా చెప్పుకుంటూ పోతే ఉద్యమాలను అంటిపెట్టుకొని ప్రజల కోసం పాటుపడుతున్న ఉద్యమకారులంతా ఖమ్మంలో మకాం వేసి వెలుగుమట్ల గ్రామంలో ఇండ్ల కూల్చివేత బాధితులకు న్యాయం జరగాలని పోరాటాలు చేస్తూ ఉండగా, నిరసనలు చేస్తూ ఉండగా, డిమాండ్ చేస్తూ ఉండగా, ప్రభుత్వం తరఫున ఖమ్మం మంత్రులు నడిరోడ్డుపై పోలీస్ బలగాలను మొహరింపచేసి వెలుగుమట్ల బాధితులను కలవనివ్వకుండా విచక్షణ రహితంగా అరెస్టులు చేస్తూ వాళ్ళ ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రమంతా ప్రభుత్వం తరఫున నాయకులు వివిధ కార్యక్రమాలు చేస్తూ ఉండగా అదే భాగంగా ఖమ్మంలో వెలుగుమట్ల ప్రాంతంలో జరుగుతున్న గోరాలన్నిటిని ప్రజా పాలనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు లాగా

- మిగతా 2లో..






## "ఈగ" కనపడితే "ఇసిరి" కొడతారు

- కేయూ హాస్టల్స్ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నది ఎవరు
- తరచూ రోడ్లెక్కడం వల్ల ప్రజల్లో పలుచనవుతున్నాం
- మెస్ కమిటీలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
- హక్కుల రక్షణ కోసం పోరాడడం సభబే అది న్యాయబద్ధంగా ఉండాలి
- అప్పులను తట్టుకొని హాస్టల్ నడిపిస్తున్న కేయూ అధికారులు
- పోగు చేసుకున్న సొమ్మును పొదుపుగా ఖర్చు చేయాలి
- విద్యార్థుల న్యాయపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



3

## హైదరాబాద్‌లో దారుణం

- వెయ్యి రూపాయల కోసం కన్సల్టెన్సీ నిర్వాహకుడి హత్య
- మధురానగర్‌లోని వారాహి రిక్రూట్‌మెంట్ కార్యాలయంలో ఘాతుకం
- ఉద్యోగం నచ్చలేదని కట్టిన డబ్బులు తిరిగివ్వాలని గొడవ
- బాకీ ఉన్న రూ.1000 కోసం యజమాని మెడపై కత్తితో దాడి
- అడ్డువచ్చిన మహిళా ఉద్యోగినిపై ం కూడా నిందితుడి దాడి



2

## పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

2

- కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్
- కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

## చర్లపల్లి ప్లాంట్లలో తగ్గిన గ్యాస్ సరఫరా..

- రోడ్లపై నిలిచిన ట్యాంకర్లు
- భారీగా తగ్గిన ఇంధన కోటా.. మూడు ప్లాంట్లలోనూ అదే పరిస్థితి
- కమర్షియల్ సిలిండర్ల పంపిణీలో కఠిన ఆంక్షలు
- పరిమిత సంఖ్యలో మధ్యాహ్నం 12 తర్వాత టోకెన్ల జారీ



2



## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

- తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా
- ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్
- కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు
- ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

**తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా**
**ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్**
**కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు**
**ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శుక్లా అనూహ్యంగా తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు. గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# చర్లపల్లి ప్లాంట్లలో తగ్గిన గ్యాస్ సరఫరా..

**రోడ్లపై నిలిచిన ట్యాంకర్లు**
**భారీగా తగ్గిన ఇంధన కోటా.. మూడు ప్లాంట్లలోనూ అదే పరిస్థితి**
**కమర్షియల్ సిలిండర్ల పంపిణీలో కఠిన ఆంక్షలు**
**పరిమిత సంఖ్యలో మధ్యాహ్నం 12 తర్వాత టోకెన్ల జారీ**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



చర్లపల్లిలోని ప్రధాన గ్యాస్ నింపే కేంద్రాల్లో ఇంధన సరఫరా ఒక్కసారిగా కుంటుపడింది. భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) సంస్థల నుంచి ఇంధన సరఫరా దాదాపు 75 శాతం మేర తగ్గిపోవడంతో గ్యాస్ లారీల రాకపోకలు నిలిచిపోయాయి. ముడి చమురు లభ్యత తగ్గడమే ఈ భారీ సరఫరా కోతకు కారణమని విశ్వసనీయ వర్గాల సమాచారం. చర్లపల్లిలోని ఈ మూడు ప్రధాన ప్లాంట్ల నుంచి కేవలం తెలంగాణతో పాటూ పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు కూడా భారీగా చమురు, గ్యాస్ సరఫరా అవుతుంది. తాజాగా సరఫరా తగ్గడంతో ఆయా రాష్ట్రాలకు వెళ్లాల్సిన వాహనాలు ప్లాంట్ల వద్దే బారులు తీరాయి. ప్రస్తుతం నెలకొన్న కొరత దృష్ట్యా కంపెనీలు కమర్షియల్ సిలిండర్ల పంపిణీలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటల తర్వాతే కొనుగోలుదారులకు టోకెన్లు జారీ చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో మాత్రమే సిలిండర్లను అందజేస్తుండటంతో వ్యాపారులు, ఏజెంట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరా ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితుల్లో భారీ సంఖ్యలో ఇంధన వాహనాలు చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ప్రధాన రహదారులపై నిలిచిపోయాయి. దీనివల్ల స్థానికంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

# పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

**కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్**
**కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్**
**పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్**
**తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేస్తూ, వీరికి క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిద్దరూ అధికారికంగా పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని, ఈ కారణంగా వారిపై అనర్హత వేటు వేయలేమని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. ఈ అంశంపై రేపు (గురువారం) సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కోర్టు విచారణకు ముందు రోజు ఈ వ్యవహారంపై స్పీకర్ తన విచారణను ముగించి, తీర్పులను వెలువరించారు. దానం, కడియంలతో పాటు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం. ఫిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలు వారిని అనర్హులుగా ప్రకటించడానికి సరిపోవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అయితే, స్పీకర్ నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# కూల్చివేత "పై" కొట్లాట

మొదటి పేజీ తరువాయి

చూపెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అది పేద ప్రజలకు చేస్తున్న తీరని మోసం తీరని మోసం లాంటిది అన్నారు.జిల్లా కలెక్టర్ భూదాన్ భూములను కాపాడమంటూ అసత్య ప్రచారాలు చేస్తుండడం రాజకీయ నాయకుల కబ్జాల కోసం మాట్లాడినట్టుగా ఉందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి కేవలం రాజకీయ వ్యాపారం కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇండ్లను కూల్చివేయడం దానిని వేషరతుగా సమర్థించుకోవడం పైగా దానినే ప్రజాపాలనని చెప్పుకునే ప్రభుత్వానికి ఎంత మాత్రం సరికాదన్నారు.పేద ప్రజల ఉసురు పోసుకోవడమే కాకుండా వాళ్ళకి అండగా నిలుస్తున్న ఉద్యమకారులను చిత్రహింసలు పెడుతూ వెలుగుమట్ల ప్రజలను కలువనివ్వకుండా మాట్లాడనివ్వకుండా తీవ్రంగా అడ్డుపడుతూ అంతరాయాలు సృష్టిస్తూ ఉద్యమకారులకు వెలుగుమట్ల ప్రజలకు మధ్యన పోలీస్ బలగాలను ఉపయోగించుకుంటూ విపరీతమైన కేసులు విపరీతమైన అరెస్టులు విపరీతమైన దాడులు విపరీతమైన అక్రమ నిర్బంధాలు కొనసాగించడం ఏదైతే ఉన్నదో రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని తెలిపారు.వెలుగుమట్ల భూములలో సర్వేనెంబర్ 147, 148, 149,లలో పూర్తి విస్తీర్ణం 61 ఎకరాల వరకు ఉంటుందని అంచనా వేస్తుండగా కేవలం 31 ఎకరాలలో ఇండ్లు నిర్మించుకున్న పేదలకు మాత్రమే తీవ్ర అన్యాయం చేసి మిగతా భూమిని దేనికోసం వాడుకుంటున్నారో ఎవరి పేరు మీదకి పట్టాలుగా మార్చుకున్నారో ఇప్పటివరకు లెక్క పత్రాలు లేకుండా పూర్తిగా ఇండ్లను నెల మట్టం చేసి కబ్జాలు చేసుకోవాలని చూసే కుట్ర ఏదైతే ఉందో అది భరించడానిదన్నారు.పేదల ఇండ్లను కూల్చివేయడం ఒక రకమైన దుర్మార్గపు చర్యగా భావించాల్సి ఉంటూనే మరోవైపు ఉద్యమ నాయకులను ఉద్యమకారులను మేధావులను విచక్షణ రహితంగా రోడ్లపై ఈడ్చుకుంటూ తీసుకెళ్తూ అరెస్టులు చేసే విధానం ఏదైతేతుందో అది తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం మంత్రుల మోజులో పడి ప్రజాస్వామ్యాన్ని ప్రజారాజ్యాన్ని మంత్రులకు తాకట్టు పెట్టినట్టుగా కనిపిస్తుందన్నారు.పేద ప్రజలను ప్రలోబాలకు గురి చేస్తూ మంత్రులు ఆడిస్తున్న నాటకంలో పేద ప్రజల తరఫున ఉద్యమకారులు బలవుతున్నారని బాధపడ్డారు.వెలుగుమట్ల ప్రాంతాన్ని ఎవరైనా చూడాలని ఎవరైనా దర్శించాలని ప్రయత్నాలు చేస్తే పోలీసులు ముందస్తుగానే పసిగాడుతూ వాళ్లపై భయంకరమైన కేసులు కడుతుండడం ఎంతటి దుర్మార్గమో తెలుగు ప్రజలు గమనించాలన్నారు.పోలీసు వ్యవస్థ పేద ప్రజలకు రక్షణగా నిలవాల్సింది పోయి పేద ప్రజల ఇండ్లను కూల్చివేసిన రెవెన్యూ అధికారులకు మంత్రులకు ప్రభుత్వాలకు వత్తాస్ పలుకుతూ సామాన్య ఉద్యమకారులను మొదలుకొని జర్నలిస్టులను ఉద్యమ పార్టీ నాయకులను కనీసం మనుషుల లాగా కూడా పరిగణించకపోవడం మంత్రుల కొమ్ముకాస్తున్నట్లుగా ఉందన్నారు.మంత్రులకు రాజకీయ పదవులు శాశ్వతం కాదన్నది పోలీస్ అధికారులు పసిగడితే బాగుంటుందని గుర్తుచేశారు.వెలుగుమట్ల గ్రామంలో పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసిన ప్రాంతంలోని స్థలాన్ని జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొదలుకొని మంత్రులు దేనికోసం రక్షించామని తెలుపుతున్నారో దేనికోసం ఉపయోగం లోనికి తీసుకోవాలని భావిస్తున్నారో గిన్ని ఉద్యమాలు చేసే,గిన్ని దాడులు చేసే, గిన్ని అరాచకాలు చేసే, గిన్ని అరెస్టులు చేసే, గిన్ని నిరసనలు చేసే ,దానికన్నా ముందు పత్రికా ముఖంగా తెలియజేసి ప్రజలకు ఎలా న్యాయం చేస్తే సరిపోతుందో అధికారికంగా బహిర్గతం చేస్తే బాగుండేది అన్నారు.ఇంతటి భయంకరమైన ఉద్యమాలు జరుగుతూ ఉండగా మంత్రులు వివరాలను దాచుకుంటూ ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని నిలదీశారు.ఇంతటి ఘోరమైన దుశ్చర్యకు పాల్పడి ప్రజా ఉద్యమకారులను అణిచివేస్తూ ప్రజాపాలన పేరు మీద ఖమ్మం మొత్తాన్ని పోలీస్ పహారాల్లో ఉంచుతూ నిర్బంధాలతో కూడిన అక్రమ అరెస్టులను కొనసాగిస్తూ ప్రభుత్వం అన్ని విధాల బలాన్ని ప్రయోగిస్తుందని గర్వపడుతుండడం రాష్ట్ర ప్రజలు గమనించలేకపోతున్నారనేది వచ్చి మూర్ఖత్వమన్నారు.పోలీసులకు ప్రజా ఉద్యమకారులకు వెలుగుమట్ల ప్రజలకు ఎలాంటి శత్రుత్వం లేనప్పటికీ కేవలం మంత్రుల స్వార్థంతో, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల దౌర్జన్యాలతో పోలీసులను అధిక స్థాయిలో వాడుకుంటూ ప్రభుత్వం ప్రయోగిస్తున్న అణిచివేత బాణాన్ని తిరిగి ప్రజలు కొట్టే రోజు వస్తుందన్నది పక్క గుర్తుంచుకోవాలన్నారు.ప్రజలను వేధిస్తూ మంత్రులు వ్యాపారాలు చేసుకొని ఆస్తులు సంపాదించుకోవడం ఏదైతే ఉందో ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ఇలాంటి దద్దమ్మలు మంత్రులుగా రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్నందుకు వెలుగుమట్ల ప్రజలతో పాటు యావత్ తెలంగాణ ప్రజలు విపరీతంగా చీదరించుకుంటూనే బహిరంగంగా తిట్టుకుంటున్నారని గుర్తు చేశారు.వెలుగుమట్ల ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తూనే ఉంటామని ఉద్యమకారులు బహిరంగంగా హెచ్చరిస్తున్నారని గుర్తు చేశారు.మంత్రులు ఎంత కాలం అణిచివేస్తారో ఎంతకాలం ఉద్యమకారులపై కేసులు పెడతారో అది కూడా చూస్తామంటూ ఘాటుగా స్పందించారు.



# హైదరాబాద్‌లో దారుణం

**వెయ్యి రూపాయల కోసం కన్సల్టెన్సీ నిర్వాహకుడి హత్య**
**మధురానగర్‌లోని వారాహి రిక్రూట్‌మెంట్ కార్యాలయంలో ఘాతుకం**
**ఉద్యోగం నచ్చలేదని కట్టిన డబ్బులు తిరిగివ్వాలని గొడవ**
**బాకీ ఉన్న రూ.1000 కోసం యజమాని మెడపై కత్తితో దాడి**
**అడ్డువచ్చిన మహిళా ఉద్యోగినిపై కూడా నిందితుడి దాడి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కేవలం వెయ్యి రూపాయల కోసం ఒక ప్రాణం బలైపోయింది. తనకి రావాల్సిన డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో ఓ వ్యక్తి రిక్రూట్‌మెంట్ సంస్థ నిర్వాహకుడిని కార్యాలయంలోనే కిరాతకంగా చంపేశాడు. హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం జరిగిందీ ఘటన. ఏపీలోని ఏలూరుకు చెందిన జే శశికిరణ్ రెడ్డి (36) ఎల్లారెడ్డిగూడలో నివసిస్తూ మధురానగర్‌లో 'వారాహి మ్యాన్ పవర్ రిక్రూట్‌మెంట్' కన్సల్టెన్సీని నిర్వహిస్తున్నాడు. నల్గొండకు చెందిన ప్రభుకుమార్ అనే వ్యక్తి ఉద్యోగం కోసం ఆయనను సంప్రదించాడు. రూ.2,500 ఫీజు చెల్లించగా శశికిరణ్ అతడిని ఫిబ్రవరి 24న బంజారాహిల్స్‌లోని ఒక కంపెనీలో ఉద్యోగంలో చేర్పించాడు. అయితే, రెండు రోజులు పని చేసిన ప్రభుకుమార్ తనకు ఆ పని నచ్చలేదని, తాను కట్టిన డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని పట్టుబట్టాడు. సెటిల్‌మెంట్‌లో భాగంగా శశికిరణ్ రూ.1500 తిరిగి ఇచ్చేశాడు. మిగిలిన రూ.1000 విషయంలో ఇద్దరి మధ్య గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. తనపై పాత కేసులు ఉన్నాయని, డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని ప్రభుకుమార్ గతంలోనే శశికిరణ్‌ను బెదిరించాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో కార్యాలయానికి వచ్చిన నిందితుడు, నేరుగా శశికిరణ్ క్యాబిన్‌లోకి వెళ్లి లోపల గడియ పెట్టాడు. క్యాబిన్ లోపల రూ.1000 కోసం ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో ప్రభుకుమార్ వెంట తెచ్చుకున్న కత్తితో శశికిరణ్ మెడపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. శశికిరణ్ అరుపులు విని బయట ఉన్న సిబ్బంది తలుపులు కొట్టగా.. రక్తపు మడుగులో పడి ఉన్న యజమానిని వదిలి, కత్తి చూపిస్తూ నిందితుడు బయటకు వచ్చాడు. ఈ ఘోరాన్ని వీడియో తీస్తున్న లయ అనే ఉద్యోగినిపై కూడా దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడిలో శశికిరణ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన లయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడి భార్య నాగభారతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుడు ప్రభుకుమార్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# వరంగల్‌లో అధికారుల అత్యుత్సాహం

**ఇంటి పన్ను కోసం గ్యాస్ సిలిండర్ జప్తు**
**ఇంటి పన్ను కట్టలేదని పేదరాలి సిలిండర్ స్వాధీనం**
**వరంగల్ కాశీబుగ్గలో వెలుగుచూసిన ఘటన**
**అధికారులు బెదిరించి సిలిండర్ తీసుకెళ్లారని బాధితురాలి ఆరోపణ**
**అప్పుచేసి పన్ను చెల్లించాక సిలిండర్‌ను తిరిగిచ్చిన సిబ్బంది**

వరంగల్, జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇంటి పన్ను చెల్లించలేదన్న కారణంతో ఓ నిరుపేద కుటుంబం ఇంట్లోని వంట గ్యాస్ సిలిండర్‌ను బలవంతంగా తీసుకెళ్లిన ఘటన కాశీబుగ్గ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ చర్యపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బాధితురాలు గొలుసుల సుజాత తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె ఇంటి పన్ను చెల్లించాల్సి ఉందని గత నెల 23న నగరపాలక సంస్థ అధికారులు నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో నిన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సోహైల్ నేతృత్వంలో ఆరుగురు సిబ్బంది ఆమె ఇంటికి వచ్చారు. పన్ను ఇంకా చెల్లించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వంట చేసుకుంటున్న గ్యాస్ సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో ఉన్నది ఒకే ఒక్క సిలిండర్ అని, దాన్ని తీసుకెళ్తే వంట ఎలా చేసుకోవాలని సుజాత ప్రాధేయపడినా అధికారులు వినిపించుకోలేదని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. చేసేదేమీ లేక, అప్పు చేసి రూ.5,280 పన్నును సాయంత్రం చెల్లించడంతో అధికారులు సిలిండర్‌ను తిరిగి ఇచ్చారు. ధనవంతుల ఇళ్లకు వెళితే అధికారులు నమస్కరించి వస్తున్నారని, తమలాంటి పేదలపై మాత్రం పన్నుల పేరుతో జులుం ప్రదర్శిస్తున్నారని సుజాత ఆవేదన వ్యక్తం చేశారు.

# భూపాలపల్లిలో బోగస్ వైద్యుడి గుట్టు రట్టు

**డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక దాడి**
**45,000 విలువైన మందులు స్వాధీనం**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జై భీమ్ న్యూస్

జిల్లాలో నకిలీ వైద్యుడిగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యక్తిపై అధికారుల దాడి సంచలనం సృష్టించింది. చిట్యాల మండలం జడలపేట గ్రామంలో అర్హతలు లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దాడి సమయంలో క్లినిక్‌లో వైద్య అర్హతలు లేని వ్యక్తి రోగులకు చికిత్స అందిస్తూ, వివిధ రకాల మందులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ సహా సుమారు 50 రకాల ఔషధాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మందుల అంచనా విలువ సుమారు ?45,000గా తెలిపారు. అధికారుల ప్రకారం, యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటి శక్తివంతమైన ఔషధాలను అర్హతలేని వ్యక్తులు విక్రయించడం, వినియోగించడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారే అవకాశముంది. ముఖ్యంగా యాంటీబయోటిక్స్‌ను నిర్దిష్ట మోతాదుల్లో, వైద్యుల సూచనలతో మాత్రమే వాడాల్సి ఉంటుందని, లేనిపక్షంలో ఔషధ నిరోధకత (ఆంటిబయోటిక్ రెసిస్టెన్స్) పెరిగి భవిష్యత్తులో చికిత్సలు ఫలించకపోవచ్చని హెచ్చరించారు. అక్రమంగా వైద్యం అందిస్తున్న వ్యక్తిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇలాంటి బోగస్ క్లినిక్‌లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా అనుమానాస్పదంగా వైద్యం అందిస్తుంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజలు వైద్యం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ లేదా నమోదిత ప్రైవేట్ ఆసుపత్రులను, అర్హత కలిగిన రిజిస్టర్డ్ వైద్యులను మాత్రమే సంప్రదించాలని అధికారులు సూచించారు.

# "ఈగ" కనపడితే "ఇసిరి" కొడతారు





**కేయూ హాస్టల్స్ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నది ఎవరు**

**తరచూ రోడ్లెక్కడం వల్ల ప్రజల్లో పలుచనవుతున్నాం**

**మెస్ కమిటీలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి**

**హక్కుల రక్షణ కోసం పోరాడడం సభబే అది న్యాయబద్ధంగా ఉండాలి**

**అప్పులను తట్టుకొని హాస్టల్ నడిపిస్తున్న కేయూ అధికారులు**

**పోగు చేసుకున్న సొమ్మును పొదుపుగా ఖర్చు చేయాలి**

**విద్యార్థుల న్యాయపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో హాస్టల్స్ మెస్ లకు సంబంధించిన నిర్వహణ అతి కష్టంగా మారిపోయిందని తెలుస్తుంది.ఎంతో ఖర్చుతో కూడుకున్న మెస్సుల నిర్వహణను అతి కష్టంగా నడుపుతూ విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడం కోసం కేయూ పాలన అధికారులతో పాటు హాస్టల్స్ డైరెక్టర్స్ కేయూ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ నూతన కమిటీ నిర్మాణంతో ఏర్పాటు చేసుకున్న ప్రధాన నిర్ణయాల ఆధారంగా కాకతీయ విశ్వవిద్యాలయంలోని విభాగాల నుండి పోగు చేసుకుంటున్న సొమ్మును పొదుపుగా ఖర్చు చేస్తూ అవసరాలను బట్టి అంతకుమించి అత్యవసరాలను బట్టి విద్యార్థుల సొమ్మును ఖర్చు చేసే విధంగా నూతన ప్రణాళికలు సిద్ధం చేయడం హాస్టల్ నిర్మాణాన్ని మెరుగుపరచడం కోసమేనని మేధావులు భావిస్తున్నారు.అదే తరుణంలో మెస్సులలో రోజువారిగా జరుగుతున్న గొడవలు దృష్ట్యా విద్యార్థులకు నాసీకమైన భోజనం అందిస్తూ నాణ్యమైన భోజనం అందించడం లేదంటూ ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులు పలుమార్లు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నారు.ప్రధానంగా తినే ఆహార పదార్థాల్లో ఈగలు కనిపిస్తే ప్లేట్లను గిన్నెలను ఇసిరికొట్టడం విద్యార్థుల్లో అనేక సందర్భాలను చూడాల్సివస్తున్నందుకు ఎంతో బాధాకరమైన విషయంగా పరిగణించాల్సి ఉంది.ఏ మెస్సులోనైనా పరిశుభ్రతను పాటిస్తూ ఉండడం అనేది చాలా ప్రధానమైనదని చాలా ప్రాముఖ్యమైనదని వాటికోసం విద్యార్థులు న్యాయ పోరాటాలు చేసుకునే హక్కు తప్పకుండా ఉంటుందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.అదే సందర్భంలో ఉద్యమాలు ధర్నాలు శృతిమించకుండా విశ్వవిద్యాలయ హాస్టల్ నియమాలకు లోబడి నిరసన ధర్నాలు చేసుకోవాలనేది విద్యార్థులు ప్రధానంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మెస్ నడుస్తుండగా విద్యార్థులు ఆహార పదార్థాలకు చెందిన గిన్నెలను రోడ్లపైకి తీసుకువస్తూ మొదటి గేటు వద్దకు తీసుకువస్తూ ఇతర విద్యార్థులు ఆహారం తినకుండా అడ్డుపడుతుండడంతోపాటు కొత్త రకపు ఉద్యమాలకు తెరలేపుతూ గిన్నెలను రోడ్లపై,మొదటి గేటు వద్ద వదిలేస్తూ వెళ్ళిపోతున్నారు. ఉద్యమం అయిపోగానే ధర్నాలు అయిపోగానే విద్యార్థినీ విద్యార్థుల పంథా మారిపోతుండడం గమనించదగ్గ విషయం.ప్రధానంగా ప్రభుత్వం విడుదల చేయాల్సిన కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వనప్పటికీ విశ్వవిద్యాలయ అధికారులు ఇతర విభాగాల నుండి సమీకరించుకుంటున్న నిధులను హాస్టల్స్ నడుపుతున్నారన్న విషయాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలి. మెస్ కమిటీలు అతి జాగ్రత్తగా బాధ్యతాయుతమైన విధులు నిర్వహించగలిగినట్లయితే హాస్టల్స్ గొడవలు పెద్దగా జరగవనేది రూఢీగా నమ్మాల్సి ఉంది.మన సొంత ఇండ్లలో ఆహార పదార్థాలలో చిన్న చిన్న పురుగులు గాని ఈగలు గాని వస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టి సర్దుకుపోతూ యధావిధిగా భోజనం చేసే అవకాశాలు 90 శాతం విద్యార్థులలో చూడగలం.అలాంటిది కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్స్ మెస్ లలో వస్తున్న ఈగల పట్ల విద్యార్థులు పట్టరాని గొడవలు చేస్తుండడం హాస్టల్స్ నిర్వహణకు విభిన్న కోణాల్లో అంతరాయాలు సృష్టించబడుతుంది.మట్టుకైతే ఎక్కడైతే సమస్య ఉత్పన్నమవుతుందో ఆ చోటనే ఉద్యమాలు ధర్నాలు నిర్వహించుకునే హక్కులు కలవని శాంతియుతమైన మార్గంలో సమస్యల పరిష్కారాలకు విద్యార్థులు నిరసనలు తెలుపుకొని స్వేచ్ఛాయుతమైన హక్కులు వాళ్లకు కలిగి ఉన్నాయని అలాంటి సందర్భాలను జాగ్రత్తగా పసిగడుతూ సమస్య ఉన్న చోటే ఉద్యమాలు చేసుకుంటూ సమస్య పరిష్కారంలో భాగంగా అధికార యంత్రాంగాలను రప్పించుకొని పోస్టల్స్ పరిపాలన మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని ఆ విధంగా విద్యార్థి సంఘాల నాయకులు మిస్ కమిటీలతో సమన్వయపరచుకుంటూ అధికారులకు సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని గమనించాలి.చికెన్ కోసం విపరీతంగా కొట్టుకొని తలలు పగలగొట్టుకునే పరిస్థితి క్యాంపస్ లో ఏర్పడడం విపరీతమైన కలకలం రేపినప్పటికీ విద్యార్థులు ఎంతో జాగ్రత్తతో ఉన్నత విద్యను పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది.కాకతీయ విశ్వవిద్యాలయంలో సీటు పొందుకోవడం ఒక రకంగా చెప్పాలంటే రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల జీవితాలను అభివృద్ధి పరంగా స్థిరపరచుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.అలాంటి సందర్భాలను పునికి పుచ్చుకుంటూ ఎక్కువ శాతం ఉద్యమాలు గాని ధర్నాలు గాని విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జరగాల్సిన అవసరం ఉంది అని గమనించాలి.హాస్టల్స్ నిర్వహణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులు అధ్యాపకుల బోధన అభివృద్ధి పరచబడాలని వాటికోసం ఎక్కడ ఉద్యమాలు చేయకపోవడం ఎంతో బాధాకరమైన విషయంగా పరిగణించాల్సి ఉంది.మరోవైపు కొంతమంది అధ్యాపకులు విద్యార్థులు తరగతి గదులకు హాజరుకావడం లేదని కరాకండిగా చెబుతుండడం విద్యార్థుల హాజరు పట్టిక తగ్గిపోతున్నదని పరీక్షలకు హాజరు కాకుండా పోతుండడం వీటన్నిటిని గమనిస్తుంటే విద్యార్థులు కాకతీయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందుకున్నది ఉన్నత విద్యను అభివృద్ధి పరచుకోవడంతోపాటు ఉద్యోగ లక్ష్యాలను క్యాంపస్ లో చదువుకుంటున్న రోజుల్లోనే సాధించుకోవాలని బలమైన సంకల్పం ఏర్పరచుకొని ముందుకు సాగినట్లయితే ఊహించని విజయాలను చేరుకోగలరనేది ఎంతో గర్వంగా చెప్పగలం.ధర్నాలు జరుగుతున్న ప్రతి సందర్భంలో రిజిస్ట్రార్ స్థాయి లాంటి అధికారులు సమస్యల పరిష్కార మార్గానికి నేరుగా విద్యార్థుల వద్దకు వచ్చి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ అవి మరలా పునరావృతం కాకుండా అన్ని విధాలుగా జాగ్రత్త పడుతుండడం ఎంతో విశేషం.చిన్న చిన్న సమస్యల పట్ల సర్దుకుపోయే మనస్తత్వాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.కొంతమంది అధికారులు కొంతమంది వ్యక్తులు వాళ్ళ వాళ్ల స్వార్ధ ప్రయోజనాల కోసం హాస్టల్స్ లో మెస్ లలో అల్లర్లు సృష్టిస్తున్నారని అవన్నీ ఇప్పటికే పలుమార్లు జరిగిన నిరసనలు ధర్నాలు దేనికోసం జరుగుతున్నాయో స్పష్టంగా అర్థం అయిపోతుంది. హాస్టల్స్ విధానపరమైన నిర్ణయాలలో అధికారులు విద్యార్థులను కూడా పాలు భాగస్తులను చేసి హాస్టల్స్ నిర్వహణలపై అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ విద్యార్థులకు హాస్టల్స్ నిర్వహణ నిజాయితీవంతంగా జరుగుతుందని బలమైన నమ్మకం కల్పిస్తూ ముందుకు నడిపించగలిగినట్లయితే హాస్టల్స్ పరిపాలన గాడిలో పడి అభివృద్ధి చెందుతుందన్నది వాస్తవం.అధికారుల ఇష్టారాజ్యం కాకుండా విద్యార్థుల మనస్తత్వాలకు అనుగుణంగా హాస్టల్స్ పాలన నడిపిస్తూ విద్యార్థులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా హాస్టల్స్ పరిపాలనలో ఉపయోగిస్తున్న ప్రతి పైసను జవాబుదారీగా ఖర్చు చేస్తూ హాస్టల్స్ పరిపాలన ముందుకు నడిపిస్తూ భావితరం విద్యార్థులకు హాస్టల్ నిర్వాహనపై బలమైన విశ్వాసం బలమైన నమ్మకం ఏర్పడే విధంగా హాస్టల్స్ అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. హాస్టల్స్‌లో జరుగుతున్న ప్రతి గొడవ ప్రతి నిరసన ప్రతి ధర్నా ప్రేరేపితమైన అంశాలలో కెళ్ళి పుట్టుకొస్తున్నట్లుగా విశ్వవిద్యాలయ సమాజం భాహ్యా సమాజం ప్రభుత్వ అధికారులు ఎక్కువగా నమ్ముతూ విశ్వసిస్తున్నారు.హాస్టల్స్ లో జరిగిన అవినీతి పట్ల కేయూ ఉన్నదా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవడానికి అన్ని విధాల తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుండగా ఇలాంటి ధర్నాలు ఇలాంటి నిరసనలు పునరావృతం కాకుండా చూసుకోవడంతో పాటు గర్ల్స్ హాస్టల్స్ బాయ్స్ హాస్టల్స్ లలోని సీసీ కెమెరాల నిర్వాహనను హాస్టల్స్ డైరెక్టర్స్ వాళ్లు మాత్రమే వాడకంలోకి తీసుకుంటూ గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్‌లో 'అధికారిక వాట్సప్ గ్రూపులను అన్ని విభాగాల విద్యార్థులతో కలిపి నిర్వహించుకొని సమస్యలు బయటకు పోక్కకుండా అక్కడిది అక్కడే పరిష్కరించుకునే మార్గాలను ఏర్పరుచుకోవల్సిన అవసరం ప్రధానమైపోయినది.మన హాస్టల్స్ ను మనం కాపాడుకుంటూ విద్యలో ముందుకు సాగాలని మనసారా కోరుకుందాం.

## డ్రగ్స్‌కు దూరంగా యువత - ఉర్సుగుట్టలో అవగాహన శిక్షణ కార్యక్రమం

**వరంగల్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థలను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రంగయ్య నాయుడు హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి తమ భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ఉర్సుగుట్టలోని తాళ్ల పద్మావతి హై స్కూల్‌లో వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీఈఓ రంగయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల కలిగే తాత్కాలిక ఆనందం కంటే కష్టపడి సాధించే విజయానందం ఎంతో శాశ్వతమైందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువులో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చెడు అలవాట్లు ఉన్న వ్యక్తుల నుంచి ఎంత దూరంగా ఉంటే జీవితం అంత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రుల మాట వినడం, పాఠశాలలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని అనుసరించడం ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవచ్చన్నారు. పరీక్షలపై భయాన్ని విడిచి క్రమశిక్షణతో చదివితే విజయాలు సాధ్యమవుతాయని వివరించారు. జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు తీసుకునే నిర్ణయాలే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని చెప్పారు. మంచి--చెడులను విశ్లేషించి సరైన మార్గాన్ని ఎంచుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. వరంగల్ జిల్లా నార్కోటిక్స్ ఈగల్ పోలీస్ ఫోర్స్ తరపున ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ప్రసంగిస్తూ, ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ ప్రభావం వల్ల కౌమారులు, యువత ఎదుర్కొంటున్న దుష్పరిణామాలను నిజ జీవిత ఉదాహరణలతో వివరించారు. మాదకద్రవ్యాలకు బానిసైతే విద్య, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు అన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ బరుపాటి గోపి శిక్షణార్థులకు ప్రేరణాత్మక సెషన్లు నిర్వహించి, జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, వాటి కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఉత్తమ శిక్షణార్థులకు ప్రోత్సాహక పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథ్య పాఠశాల డైరెక్టర్ వరుణ్, ఉల్లాస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, విషయ నిపుణులు శేఖర్, రవి, సుధాకర్ రెడ్డి, అలాగే జిల్లాలోని 13 మండలాలకు చెందిన 20 పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజం మొత్తం ఏకమైతేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని వక్తలు అభిప్రాయపడ్డారు.






## తీన్మార్ మల్లన్న విద్యార్థులతో పరస్పర సంభాషణ సమావేశం

**హైద్రాబాద్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరస్పర సంభాషణ సమావేశాన్ని ఈ నెల 13వ తేదీ (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వసతి సదుపాయాలు, విద్యా ప్రమాణాలు, హాస్టల్ సమస్యలు, పరీక్షల నిర్వహణ, స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర పరిపాలనా అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విద్యార్థి సంఘాలు తమ ప్రతినిధులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బోడిగే సతీష్ ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థుల సమస్యలకు శాసన మండలి స్థాయిలో స్పందన లభించే వేదికగా ఈ సమావేశం నిలవనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఆపదలో ఆపద్బాంధవుడిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.5 లక్షల ఎల్ఓసితో బాధితురాలికి చికిత్సకు మార్గం**



**హన్మకొండ, 11మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేక ఆవేదన చెందుతున్న ఓ నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఊరటనిచ్చే సాయం అందింది. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హనుమకొండ సుబేదారిలోని తన క్యాంప్ కార్యాలయంలో హసన్ పర్తి మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన మంచాల కమల కుటుంబ సభ్యులకు రూ. 5,00,000/-ల విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కాపీని అందజేశారు. మంచాల కమల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం పెద్ద మొత్తంలో ఖర్చు అవసరమైన పరిస్థితి నెలకొంది. కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందడం కష్టసాధ్యమైంది. విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగానే ఆయన వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఎల్ఓసి ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రభుత్వ వైద్య సంస్థ అయిన నిమ్స్ లో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్య ఖర్చుల భారం వల్ల ఎవరూ అప్పుల పాలుకాకూడదని, అవసరమైన వారు తమ కార్యాలయాన్ని సంప్రదిస్తే ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసిల ద్వారా సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ముఖ్యంగా లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం పొందాలని ప్రజలకు సూచించారు. బాధితురాలు మంచాల కమల కుటుంబ సభ్యులు ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబానికి కొత్త ఆశను కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, యూత్ నాయకులు జట్టి యుగేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింగళి గవర్నమెంట్ విమెన్'స్ కాలేజీలో గ్రీన్ నానోటెక్నాలజీపై 30 రోజుల సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభం

**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఆటోనమస్)లో మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం రోజున "సూక్ష్మజీవ వ్యవస్థల కోసం క్రియాశీల నానోకణాలు: గ్రీన్ నానోటెక్నాలజీ -- సంశ్లేషణ, విశ్లేషణ మరియు వినియోగాలు" అనే అంశంపై 30 రోజుల సర్టిఫికేట్ కోర్స్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కోర్స్ ద్వారా విద్యార్థులకు గ్రీన్ నానోటెక్నాలజీ ప్రాథమిక సూత్రాలు, నానోకణాల సంశ్లేషణ విధానాలు, విశ్లేషణ పద్ధతులు, సూక్ష్మజీవ శాస్త్రం, బయోటెక్నాలజీ రంగాల్లో వాటి వినియోగాలపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రారంభ కార్యక్రమంలో కోర్స్ లక్ష్యాలు, నిర్మాణం, మాడ్యూల్స్ మరియు శిక్షణ విధానంపై విద్యార్థులకు సంక్షిప్త వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వరంగల్ బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పెరుగు శ్యామ్ ముఖ్య అతిథిగా పాల్గొని నానోటెక్నాలజీ రంగంలో జరుగుతున్న తాజా అభివృద్ధులు, సూక్ష్మజీవ శాస్త్రంలో నానోకణాల ప్రాధాన్యం గురించి విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న డా. ఆదిత్య వెలిదండి విద్యార్థులతో చర్చిస్తూ నానోటెక్నాలజీ రంగంలో ఉన్న పరిశోధన అవకాశాలు, ఉన్నత విద్య మరియు కెరీర్ అవకాశాలపై వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్, చైర్‌పర్సన్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్ర మౌళి మాట్లాడుతూ నానోటెక్నాలజీ విజ్ఞానశాస్త్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఒకటని, ఇలాంటి సర్టిఫికేట్ కోర్సులు విద్యార్థులకు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచడమే కాకుండా పరిశోధనపై ఆసక్తి పెంపొందించడానికి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి దోహదపడతాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని మైక్రోబయాలజీ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. జి. రేణుక సమన్వయం చేసిన ఈ ప్రారంభ కార్యక్రమంలో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొని తొలి సెషన్ ద్వారా ప్రయోజనం పొందారు. ఈ సర్టిఫికేట్ కోర్స్ ద్వారా విద్యార్థులు గ్రీన్ నానోటెక్నాలజీ రంగంలో ప్రాయోగిక జ్ఞానం సంపాదించి భవిష్యత్తు పరిశోధనలకు సిద్ధమవుతారని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఆడబిడ్డకు రక్షణగా జిల్లా ఎస్పీ

**కన్న కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష జిల్లా ఎస్పీ :సునిత రెడ్డి,ఐపీఎస్**

**వనపర్తి జిల్లా న్యాయస్థానం కఠిన తీర్పు నేరస్తులకు గట్టి హెచ్చరిక**

**20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధింపు**

**కోర్టు తీర్పుతో నేరస్తుల్లో గుబులు-సమాజానికి రక్షణ కవచం**

**బాలికలపై దారుణాలకు పాల్పడితే జీవితాంతం జైలే గమ్యం ఎస్పీ**

**పెబ్బేరు, మార్చి11జై భీమ్ న్యూస్ :**

ఆడబిడ్డకు అండగా, రక్షణగా నిలవడం కోసం జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ కనపరచిన ప్రత్యేక శ్రద్ధ జిల్లా వాసులతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఒక్కసారిగా ఆలోచింపజేస్తూ ఆశ్చర్యానికి గురి చేసింది. ఆడబిడ్డల జోలికి రావా లంటేనే వణుకు పుట్టేలా కేసులో కనపరిచిన పురోగతి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచిపోయింది. ఆడవాళ్ళపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినాతి కఠినంగా వ్యవహరిస్తుండడమే కాకుండా జీవితాంతం జైల్లో మగ్గేలా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ హెచ్చరికలు జారీచేశారు. వనపర్తి జిల్లాలో జరిగిన కేసు విచారణ సంఘటనను పరిశీలించగా కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నేరం రుజువవ్వడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత బుధవారం తేది 11-03-2026 నాడు కఠిన తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు.

**కేసు వివరాలు:**

వనపర్తి జిల్లా పానగల్ మండలానికి చెందిన వల్లెపోలు కురుమయ్య తన సొంత కూతురుకు బుక్కులు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో జూరాల కాల్వ వద్ద తేది 03-05-2025 న మధ్యాహ్న సమయంలో తన సొంత కూతురిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లికి తెలియజేయగా, తల్లి తేది 07-05-2025 న పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేయగా, కొత్తకోట సీఐ రాంబాబు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు సేకరించడం, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయడం అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేయడం జరిగింది. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తరువాత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు సీఐ రాంబాబు, ఎస్సై యుగంధర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు కానిస్టేబుల్ సంజీవయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడిపై నేరం నిరూపితమైందని నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజాన్ని కుదిపేసే నేరాలకు పాల్పడిన వారిపై న్యాయస్థానం కఠిన శిక్షలు విధించడం ద్వారా నేరస్తుల్లో భయం నెలకొల్పుతోందని తెలిపారు. ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచం లాంటివి. నేరం చేయాలనే ఆలోచనకే నేరస్తుల్లో భయం కలిగించేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.



# జగత్ గురువు చేత ఏకు తిరుపతికి ఘనసన్మానం



**హైదరాబాద్-11 జై భీమ్ న్యూస్ :**

బుధవారం తేది 10-03-2026 రోజు ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన గ్రంథం " ఆది జాంబవుడు -ఆది ధర్మం " జగత్ గురువు శ్రీ శ్రీ శ్రీ ఆది శేఖరాచర్య, శ్రీ పూజ శ్రీ స్వయం ప్రకాష్ చాచితనంద సరస్వతి మహాస్వామి హరహర దివ్య క్షేత్రం కర్ణాటక శ్రీ శారద లక్ష్మి నర్సింహస్వామి పిఠాధిపతికి ' ఆది జంబవుడు - ఆది ధర్మం ' అందించిన సందర్బంగా జగత్ గురువు చాలా ఆనందపడినాడు. తిరుపతి మీరు కర్ణాటక పీఠం రావలని కోరుతూ నా సన్మానని స్వీకరించుమని మహా పిఠాధిపతుల సమక్షంలో సన్మానం చేసినారు. శ్రీ మతంగ మహా పిఠాధిపతి శ్రీ మతంగ నందగిరి స్వామి, ఇస్కాన్ ప్రవక్త శ్రీ రాధా మోహన్ దాస్ చేతుల మీదుగా ఖర్మాంఘాట్ లోని శారద లక్ష్మి నర్సింహ దేవాలయం 8వ వార్షికోత్సవ సభలో వేయిలది భక్తుల మధ్య జరిగినది. జాంబవ మహనీయుని గూర్చి ఆది జాంబవ ధర్మ సమాజం నిర్వహించిన అనేక కార్యక్రమాలు ప్రతి దినం అలకిస్తున్నామని మీ సంస్థలో పనిచేస్తున్న భక్తి ఉద్యమకారులకు జాంబవ భగవానుడు పూర్తిగా మీ వెన్నంటి ఉంటూ ఆశీస్సులు అందిస్తుంటాడని జగత్ గురువు కిన్నెర సిద్దార్థను, నల్ల నర్సింగ్ రావున్ ఇతర సభ్యులను దీవించుండు. ప్రొఫెసర్ ఏకు తిరుపతి. ఆది జాంబవ ధర్మ సమాజం ప్రచార కర్త 9030051795. ఆదిశంకరాచార్య పూజ శ్రీ స్వయంప్రకాశా సచ్చిదానంద సరస్వతి మహాస్వామి శ్రీ శారదా లక్ష్మీనరసింహ పీఠం- హరిహరపుర దివ్య క్షేత్రం కర్ణాటక.

# ఉమ్మడి పౌరస్మృతికి సమయం ఆసన్నమైంది!

**ఈ అంశాన్ని చట్టసభలే తేల్చాలి**

**షరియత్ చట్టం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**(ఢిల్లీ జై భీమ్ న్యూస్)**



ముస్లింలకు సంబంధించిన 1937 నాటి షరియా చట్టంలోని నిబంధనలను కొట్టివేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ సమస్యకు ఉమ్మడి పౌర స్మృతి పరిష్కారం అని పేర్కొన్నది. షరియాలోని వారసత్వ నిబంధనను కొట్టివేస్తే చట్టపరమైన శూన్యత ఏర్పడుతుందని, ఎందుకంటే ముస్లింల వారసత్వాన్ని నియంత్రించే మరో చట్టబద్ధమైన మార్గం ఏదీ లేదని తెలిపింది. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను ఉద్దేశించి సీజేఐ మాట్లాడుతూ.. 'సంస్కరణలు తేవాలన్న మన అత్యుత్సాహం వల్ల, షరియాలోని వారసత్వ నిబంధన ద్వారా ప్రస్తుతం వారు పొందుతున్న దానికంటే తక్కువ మొత్తాన్ని ఇచ్చిన వారమవుతామేమో. ఒకవేళ 1937 నాటి షరియా చట్టాన్ని రద్దు చేస్తే.. ఆ తరువాత పరిస్థితి ఏంటి? అనవసరమైన శూన్యత ఏర్పడదా?' అని ప్రశ్నించారు. 'ఈ కేసులో ముస్లిం మహిళలు వివక్షకు గురవుతున్నారన్న మీ వాదన సబబే. కానీ ఈ అంశాన్ని చట్టసభల వివేకానికి వదిలేయడం మంచిది కదా!' అని వ్యాఖ్యానించారు. ఈ సమస్యకు పరిష్కారం 'ఉమ్మడి పౌర స్మృతే' అని సీజేఐ స్పష్టం చేశారు. జస్టిస్ బాగ్చీ జోక్యం చేసుకుంటూ.. ఒక వ్యక్తికి ఒక భార్య అన్న నిబంధన అన్ని మతాలకు ఒకేరీతిగా వర్తించడం లేదని అన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో ఇఫ్తార్ విందు




**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 12 (గురువారం) సాయంత్రం 5.30 గంటలకు విశ్వవిద్యాలయ అతిథి గృహంలో "ఇఫ్తార్ విందు" నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ మహమ్మద్ అసిం ఇక్బాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి హాజరవుతారు. విశిష్ట అతిథిగా తెలంగాణ స్టేట్ లైబ్రరీస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ పాల్గొననున్నారు. అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, బోటనీ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య మహమ్మద్ ముస్తఫా పాల్గొననున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ఇఫ్తార్ విందు సౌహార్ద వాతావరణంలో జరగనుందని నిర్వాహకులు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ బోధన మరియు బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ మహమ్మద్ అసిం ఇక్బాల్ కోరారు.

# కొత్త క్యాష్ విత్‌డ్రాయల్ సిస్టమ్







**యూపీఐ ఎటిఎం: మీ డెబిట్ కార్డ్ ఇంట్లో మర్చిపోయారా?**

**(ఇండియా జై భీమ్ న్యూస్)**

పర్లేదు! ఇప్పుడు కేవలం మీ మొబైల్‌తోనే నగదు తీసుకోవచ్చు. ఈ రోజు భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక రోజు. ఇప్పటి వరకు ఎటిఎం నుండి డబ్బు తీసుకోవాలంటే ప్లాస్టిక్ డెబిట్ కార్డ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. చాలా సార్లు తొందరలో వాలెట్ ఇంట్లోనే మర్చిపోతాం, లేదా ఎటిఎం కార్డ్ మెషిన్‌లో ఇరుక్కుపోతుంది లేదా పోతుంది. ఇలాంటి సమస్యలను మనం చాలాసార్లు ఎదుర్కొన్నాం. కానీ ఇప్పుడు ఆర్.బి.ఐ ( రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) మరియు ఎన్పీసీఐ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువచ్చాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో "యూపీఐ ఎటిఎం " సదుపాయం ప్రారంభమైంది. ఇకమీదట మీ స్మార్ట్‌ఫోన్‌నే మీ ఎటిఎం కార్డ్‌గా ఉపయోగించుకోవచ్చు. ఈ సదుపాయం ఎలా పనిచేస్తుందో, దాని ప్రయోజనాలు ఏమిటో చూద్దాం

**1.యూపీఐ ఎటిఎం అంటే ఏమిటి?**

సరళంగా చెప్పాలంటే, ఈ ఎటిఎం మెషిన్‌లో కార్డ్ పెట్టే స్లాట్ ఉండదు లేదా కార్డ్ పెట్టాల్సిన అవసరం ఉండదు. మీరు కూరగాయల దుకాణం లేదా గ్రోసరీ షాప్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బు చెల్లించినట్లే, ఇప్పుడు ఏటీఎం మెషిన్‌పై కనిపించే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు తీసుకోవచ్చు. ఈ టెక్నాలజీని ఐసీసీ డబ్ల్యూ (ఇంట్రపరేబుల్ కార్డు లెస్ క్యాష్ విత్డ్రావల్) అంటారు.

**2.డబ్బు ఎలా తీసుకోవాలి (స్టెప్ బై స్టెప్ )**

ఈ ప్రక్రియ చాలా సులభం మరియు సురక్షితం. ఆప్షన్ ఎంచుకోండి:ఏటీఎం స్క్రీన్‌లో "యూపీఐ క్యాష్ విత్ డ్రావెల్" అనే ఆప్షన్ ఎంచుకోండి. అమౌంట్ నమోదు చేయండి: ఎంత డబ్బు కావాలో నమోదు చేయండి (ఉదా: ?500, ?1000, ?5000).క్యూఆర్ కోడ్: మీరు అమౌంట్ నమోదు చేసిన వెంటనే ఏటీఎం స్క్రీన్‌పై క్యూఆర్ కోడ్ కనిపిస్తుంది.స్కాన్ చేయండి: మీ మొబైల్‌లో ఉన్న ఏదైనా యూపీఐ యాప్ ( గూగుల్ పే, ఫోన్ పే , పేటీఎం , భీమ్ ) ఓపెన్ చేసి ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.పిన్ నమోదు చేయండి: మీ యూపీఐ పిన్ నమోదు చేసి ఓకే క్లిక్ చేయండి. డబ్బు పొందండి: అంతే! ఏటీఎం నుండి నగదు బయటకు వస్తుంది.

**3.సాధారణ ప్రజలకు కలిగే ప్రయోజనాలు**

ఈ కొత్త సదుపాయం వల్ల ప్రజలకు మూడు ముఖ్యమైన ప్రయోజనాలు ఉంటాయి. కార్డ్ అవసరం లేదు. ఇకమీదట ఏటీఎం కార్డ్ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. మొబైల్ ఎప్పుడూ మన దగ్గరే ఉంటుంది కాబట్టి ఎప్పుడైనా డబ్బు తీసుకోవచ్చు.

**మోసాలనుంచి రక్షణ:**

కొంతమంది మోసగాళ్లు ఏటీఎంలలో 'స్కిమ్మర్' అనే పరికరాలు పెట్టి కార్డ్ డేటాను దొంగిలిస్తారు ( కార్డ్ క్లీనింగ్). ఇప్పుడు కార్డ్ ఉపయోగించకపోవడం వల్ల ఈ ప్రమాదం ఉండదు.

**పిన్ గందరగోళం ఉండదు:**

(ఏటీఎం పిన్) వేరుగా, (యూపీఐ పిన్ )వేరుగా ఉండటంతో చాలా మందికి గందరగోళం ఉండేది. ఇప్పుడు కేవలం (యూపీఐ పిన్ ) మాత్రమే గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది.

**4. ఎంత వరకు డబ్బు తీసుకోవచ్చు?**

ప్రస్తుతం భద్రత కారణంగా( న్ పి సి ఐ )ఒక్క ట్రాన్సాక్షన్‌కు ?10,000 వరకు పరిమితి పెట్టింది. ఇది రోజువారీ అవసరాలకు సరిపోతుంది. ఎక్కువ డబ్బు అవసరమైతే, బ్యాంక్ పరిమితి ప్రకారం రోజులో మరిన్ని ట్రాన్సాక్షన్లు చేయవచ్చు.

**ముగింపు**

ఈ రోజు నుంచి దేశంలోని ప్రధాన బ్యాంకులు ( ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి ,బ్యాంకు అఫ్ బరోడా వంటి) తమ కొన్ని( ఏ టీ ఎం లను) అప్‌గ్రేడ్ చేసి ఈ సదుపాయం ప్రారంభించాయి. త్వరలోనే ప్రతి వీధిలో ఉన్న (ఏ టీ ఎం.ల్లో )కూడా ఈ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. భారతదేశం డిజిటల్ విప్లవంలో మరో బలమైన అడుగు వేసింది.


## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా

# విశ్వవిద్యాలయంలో అవగాహన కార్యక్రమాలు

**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 10 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం (మార్చి 11) విశ్వవిద్యాలయంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి చెందిన కళాశాలలు, విభాగాలలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయాల్లో ఫైల్స్ పరిశీలన చేపట్టి, పరిపాలనా వ్యవస్థ పనితీరును సమీక్షించారు. అదేవిధంగా "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్-ఎస్)కు సంబంధించిన ఇంజనీరింగ్ కళాశాల వాలంటీర్లు శుభ్రత కార్యక్రమాలను చురుకుగా చేపట్టి క్యాంపస్ పరిశుభ్రతకు తోడ్పడ్డారు. చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగులు, విద్యార్థుల్లో ప్రజా పాలన కార్యక్రమంపై





అవగాహన పెంపొందించడాన్ని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు.

# పెద్దమ్మగడ్డ అభివృద్ధికి అంబేద్కర్ రాజు కృషి

**కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు**

**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పెద్దమ్మగడ్డ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న వరంగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు మరోసారి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకొచ్చారు. నాలుగో డివిజన్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన్ (కమ్యూనిటీ హాల్ / ఫంక్షన్ హాల్) నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి అప్లికేషన్‌ను ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆ అప్లికేషన్ ను జిల్లా కలెక్టర్ కు ఫార్వర్డ్ చేశారు. పెద్దమ్మగడ్డలో సామాజిక కార్యక్రమాలు, వివాహాలు, సమావేశాలు నిర్వహించేందుకు సరైన స్థలం లేకపోవడంతో స్థానిక ప్రజలు చాలా కాలంగా కమ్యూనిటీ హాల్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యను గుర్తించి ప్రజల ఆకాంక్షను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం గమనార్హం. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగితే పెద్దమ్మగడ్డ ప్రజలకు ఇది ఒక గొప్ప వసతిగా మారనుంది. 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న అంబేద్కర్ రాజు ఎలాంటి రాజకీయ ఒడిదుడుకులు వచ్చినా పార్టీని విడిచి వెళ్లకుండా నమ్మకంగా నిలబడి ప్రజాసేవలో కొనసాగుతున్నారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధతకు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని పేద ప్రజలకు ఇళ్లు అందించినట్లే, ఇప్పుడు కూడా నాలుగో డివిజన్‌లోని ప్రతి పేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ముందుండటం ఆయన నాయకత్వానికి నిదర్శనం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తున్నాయి. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇంద్రమ్మ ఇళ్లు వంటి పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో మరింత వేగంగా కొనసాగుతున్నాయి. ఆయన మార్గదర్శకత్వంలో పెద్దమ్మగడ్డ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని



గెలుచుకుంటున్నారు. పెద్దమ్మగడ్డ ప్రాంతానికి మరింత అభివృద్ధి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు ప్రయత్నాలు త్వరలోనే ఫలిస్తాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మహబూబాబాద్‌లో కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మిక తనిఖీ

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్‌పై కఠిన ఆదేశాలు**



**మహబూబాబాద్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

స్నేహ శబరీష్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు గత రెండు మూడు రోజులుగా జిల్లా ప్రధాన కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, పెండింగ్ పనుల పరిశీలన వంటి కార్యక్రమాలు చేపడుతు న్నారు. తన పర్యటనలో భాగంగా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అనవసరంగా పేరుకుపోయిన స్క్రాప్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. సుమారు గంటన్నర పాటు కార్యాలయంలో ఉండి, స్వయంగా ఫైళ్లను పరిశీలిస్తూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. వివిధ అభివృద్ధి పనుల దరఖాస్తులపై లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారి సమస్యలను శ్రద్ధగా పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్‌తో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. నగర పరిధిలోని కాలనీల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలు, ప్రాంతాల్లో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జడ్‌పీహెచ్‌ఎస్ హాసన్‌పర్తిలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**వార్షికోత్సవంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సందేశం**





**హాసన్‌పర్తి, 11 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హాసన్‌పర్తిలోని పీఎం శ్రీ జడ్‌పీహెచ్‌ఎస్ గర్ల్స్, బాయ్స్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఉచితంగా పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు మారం తిరుపతి చిరు సహాయంతో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభను అభినందించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నంశెట్టి సుమా దేవి, ముద్దసాని విజయలక్ష్మి, మాజీ జిల్లా విద్యా కమిటీ సభ్యులు చకిలం రాజేశ్వరరావు, దాసరి రాజు, మేకల హరిశంకర్, తాళ్ల శ్యామ్, కుంభకర్ సాయి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో కళాశాల యాజమాన్యంతో కలిసి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. విద్యార్థుల భవిష్యత్ విజయాల కోసం ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్ టు థాయ్‌లాండ్ విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

**పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తప్పిన ప్రమాదం**
**రన్‌వేను బలంగా ఢీకొట్టిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్**
**133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి పుకెట్ వెళ్లిన విమానం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నుంచి థాయ్‌లాండ్ వెళ్లిన విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగే సమయంలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం రన్‌వేను బలంగా ఢీకొట్టింది. దీనితో విమానం ముందుభాగం చక్రం దెబ్బతిన్నది. దీంతో రన్‌వేను మూసివేస్తూ విమానాశ్రయం అధికారులు నోటమ్ (నోటీస్ టు ఎయిర్ మిషన్) జారీ చేశారు. బోయింగ్ 737 మ్యాక్స్8 విమానం ఉదయం 133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 11.40 గంటలకు థాయ్‌లాండ్‌లో హార్డ్ ల్యాండ్ అయింది. అధికారులు వెంటనే సహాయక చర్యలను ప్రారంభించారు. ప్రయాణికులను విమానం నుంచి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. హార్డ్ ల్యాండింగ్ కారణంగా నోస్ ల్యాండింగ్ గేర్ దెబ్బతినడంతో విమానం రన్‌వేపై కొద్దిదూరం జారిపోయింది.

# లష్కర్ బజార్ ప్రభుత్వ మర్కజీ స్కూల్లో క్షయవ్యాధి అవగాహన సదస్సు నిర్వహణ





**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం (మార్చి 24)ను పురస్కరించుకుని లష్కర్ బజార్ ప్రభుత్వ మర్కజీ స్కూల్లో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. హిమబిందు మాట్లాడుతూ, "టిబి లేని సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత. క్షయవ్యాధి లక్షణాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన అవసరం" అని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు కొనసాగడం, రాత్రిపూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో తేమడ (స్పుటమ్) పరీక్ష చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ సూచించిన మందులను పూర్తిస్థాయి కోర్సుగా క్రమం తప్పకుండా వాడాలని, మధ్యలో ఆపేస్తే వ్యాధి ముదిరి ప్రాణాంతక స్థితికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న నిక్షయ్ పోషన్ యోజన ద్వారా టిబి రోగులకు పోషకాహార సహాయంగా నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జివి రామారావు, టీచింగ్ స్టాఫ్ కంది శ్రీనివాస్, జిఎంహెచ్ మెడికల్ ఆఫీసర్ డా. గీత, జిల్లా క్షయవ్యాధి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సుష్మ, డి. నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ. విజయ్, పిహెచ్‌ఎన్ రామేశ్వరి, టిబి నోడల్ పర్సన్ సత్యనారాయణ, ఏఎన్‌ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులకు క్షయవ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, పూర్తి చికిత్స అవసరంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అధికారులు సూచించారు.

# ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్..

**తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎంపీ**
**స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్న లక్ష్మణ్**
**ఎమ్మెల్యేలపై విచారణ పేరుతో కాలం వెళ్లబుచ్చారని విమర్శలు**
**తెలంగాణను పార్టీ ఫిరాయింపులకు ప్రయోగశాలగా మార్చారని ఎద్దేవా**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడంపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్ స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ఈ ఎమ్మెల్యేలపై విచారణ పేరుతో కాలం వెళ్లబుచ్చి, ఇప్పుడు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చందంగా క్లీన్ చిట్ ఇచ్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత కొంతకాలంగా పార్టీ ఫిరాయింపులకు ఒక ప్రయోగశాలగా మార్చారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పార్టీ కండువాలు కప్పారని, కానీ ఇప్పుడు మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నైతిక విలువలకు, ప్రజాతీర్పుకు గౌరవం ఇచ్చే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోతామని తెలిసి కూడా నాడు వాజపేయి ప్రభుత్వం ఫిరాయింపులను ప్రోత్సహించలేదని అన్నారు. తెలంగాణలోని ఫిరాయింపులపై ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో నీతులు చెప్పే రాహుల్ గాంధీ, తెలంగాణలో వారి పార్టీ నాయకులు చేసే ఊసరవెల్లి రాజకీయాలపై మాట్లాడటం లేదని విమర్శించారు. ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిని మించి ఒకరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తూ, కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని అన్నారు.

# జై భీమ్ మహాసేన రథయాత్రకు ఘన స్వాగతం సంపూర్ణ మద్దతు (కెవిపిఎస్)



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఈరోజు హనుమకొండ కె వి పి స్ జిల్లాకి చేరుకున్న జై భీమ్ మహాసేన రథయాత్ర మానవ హక్కుల పరిరక్షణ సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ పూల దండలతోస్వాగతం పలుకుతూ రథయాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ స్వాగతం అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ మరియు రథసారథి మాస్టర్ జి గారు,అంజన్న గార్లు భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కేరళ ప్రభుత్వ తరహాలో పాఠ్యాంశంలో చేర్చాలని అప్పుడు మాత్రమే భారత రాజ్యాంగంలోని ప్రాథమికమైన హక్కులని ప్రతి పౌరునికి తెలియజేసే అవకాశాలు ఉంటాయని ఇప్పటికీ 78 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో భారత రాజ్యాంగం డాక్టర్ బాబాయి సభ అంబేద్కర్ కలలుగన్న ఒక రాజ్యాంగాన్ని ముందుకు తీసుకు వెళ్లే దాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందినయని వారికి వారి యొక్క ప్రాథమిక హక్కులు తెలియకపోవడం వలన ఆర్థిక అనేక రకాలుగా వెనుకబాటుతనం గురవుతున్నారని భారతదేశం అనేక రంగాలలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు సాగుతుందన్న ప్రచారంలో ఎలాంటి సత్యాలు లేవని ఎందుకంటే ప్రతి మనిషిని చూడలేని వ్యవస్థలో వెనుకబడిన దళితులు అనాగరిన ప్రజలపై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు జరిగిన చట్టం తన యొక్క చుట్టూ పనిచేస్తుందని ఎవరైతే అధికారంలో ఉంటే వారికి మాత్రమే పరిపాలన సౌలభ్యాలు ఫలాలు అందుతున్నాయని అందుకోసమే ప్రాథమికమైన విద్యాభ్యాసం నుంచే భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా నేర్పించాలని చేర్పించాలని ఈ రకంగా పాఠ్యాంశంలో చేర్పించే అంతవరకు ప్రాణాలు సైతం త్యాగం చేసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో విశ్వకల మండలి గరిగే శ్రీనివాస్ మంద స్వామి ఎస్ కే రాణి యాదమ్మ కెవిపిఎస్ జిల్లా బృందం రేణిగుంట్ల చందర్,ఇస్లావత్ రవీందర్, గుర్రం రమేష్, ముని సదానందం, కొమురయ్య, నరేష్ ,రోహిత్ మురళి తదితరులు పాల్గొన్నారు. ఇట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె వి పి స్) హనుమకొండ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మందసంపత్ 9059207790.

# జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది: ఎంపీ అప్పలనాయుడు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా స్పందించారు. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ఇప్పుడు ఆయన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. "జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. చివరకు మున్సిపల్ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు" అని కలిశెట్టి ఆరోపించారు. జగన్ చిట్టా మొత్తం కేంద్రం వద్ద ఉందని, ఆయన ఢిల్లీకి లేఖలు రాసినా ప్రయోజనం ఉండదని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి

**కేసీఆర్ క్షమాపణ చెబితే వెంటనే రాజీనామా చేస్తానని సవాల్**

**హైద్రాబాద్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో దాఖలైన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అనర్హత పిటిషన్లు చట్టబద్ధం కావని, అసలు ఆ పిటిషన్‌కే అర్హత లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం పార్టీ ఫిరాయింపుకు పాల్పడిన సభ్యునికి ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాల్సి ఉంటుందని, కానీ తనకు ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వలేదని తెలిపారు. తనపై పార్టీ విప్ ఉల్లంఘన జరగలేదని, అలాంటి ఆరోపణలకు ఆధారం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై తీవ్ర విమర్శలు గుప్పించిన కడియం శ్రీహరి, పార్టీ ఫిరాయింపుల అంశంపై కేసీఆర్ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పార్టీ పరంగా ఎందుకు పిటిషన్ వేయలేదని నిలదీశారు. శాసనసభ సమావేశాల్లో కె.టి. రామారావు తమ సభ్యుల సంఖ్య 38 అని పేర్కొంటూ, అందుకు తగ్గ సమయం ఇవ్వాలని స్పీకర్‌ను కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు, తమపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేసినప్పటికీ, బీఆర్ఎస్ ఎల్పీకి నెలకు రూ.5,000 చొప్పున తమ జీతాల నుంచి సభ్యత్వ రుసుము తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇది రాజకీయ విరుద్ధత కాదా అని ప్రశ్నించారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి ఎన్ని మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులకు అసలు పాత్రదారులు, సూత్రదారులు కేసీఆరేనని తీవ్రంగా విమర్శించారు. సుమారు 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడమే కాకుండా, పార్టీ మారిన ఇద్దరిని మంత్రులుగా చేసిన చరిత్ర ఉందని ఆరోపించారు. తెలంగాణలో ఇతర రాజకీయ పార్టీలు బలహీనపడేలా శాసనసభా పక్షాలను సైతం విలీనం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. నైతిక విలువలపై మాట్లాడే ముందు గతాన్ని పరిశీలించుకోవాలని కేసీఆర్, కేటీఆర్‌లకు సూచించారు. ఆనాడు జరిగిన చర్యలు తప్పని భావిస్తే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "కేసీఆర్ స్వయంగా నేను చేసింది తప్పు, తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించాను, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం తప్పు అని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబితే ఆ మరుక్షణమే నేను రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్తాను" అని కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అలా చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించిన ఆయన, ఒకవేళ ప్రజలకు క్షమాపణ చెప్పలేకపోతే తమ రాజీనామాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చకు తావు కలిగింది.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలులో లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్**

**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలును వేగవంతం చేసి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ -- సర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సంబంధిత విభాగాల ప్రాజెక్టు నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాగత నిర్మాణం, బ్యాంకు అనుసంధానం, వ్యవసాయేతర, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలకు సంబంధించిన లక్ష్యాలు, వాటి సాధనపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి విభాగానికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయేతర విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పెట్రోల్ బంక్, సౌర విద్యుత్ యూనిట్ స్థాపన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించే మహిళా మార్కెట్ ఏర్పాటు పనులను ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా మండల సమాఖ్యలు, గ్రామ సంఘాల పరిధిలో సమూహ ఆధారిత ఉపాధి కార్యకలాపాలను చేపట్టి మహిళల ఆదాయ వృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. తీసుకున్న రుణాలను వంద శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, అదనపు డీఆర్‌డీఓ బొజ్జ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు నిర్వాహకులు ఎం. దయాకర్, బి. రాజేంద్ర ప్రసాద్, అనిత, సరిత, పద్మప్రియ, స్త్రీనిధి ప్రాంతీయ నిర్వాహకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణంకాలతో సహా విమర్శలు గుప్పించారు. పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధుల శిక్షణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయ్**

**హన్మకొండ, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి అన్ని విధాలా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, మార్చి 12న మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యాచరణను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సమన్వయంతో అమలు చేయనున్నట్లు చెప్పారు. శాఖల వారీగా మినిట్-టు-మినిట్ కార్యక్రమాన్ని రూపొందించి, అవసరమైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్య కార్యక్రమాలు, రోడ్డు భద్రతలో భాగమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం, సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన లబ్ధిదారులకు వాటిని చేరవేయడంలో ప్రజాప్రతినిధులు తీసుకోవలసిన చర్యలు, 99 రోజుల కార్యాచరణ లక్ష్యాలు వంటి అంశాలను సమగ్రంగా వివరించాలని తెలిపారు. అలాగే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, మున్సిపల్ చట్టాలకు సంబంధించిన ముఖ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ మరియు జిల్లా పంచాయతీ అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు మరియు పట్టణాల్లో శుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్‌డీఓ మేన శ్రీను సహా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ ఘనంగా నిర్వహణ

**శ్రీ భద్రకాళి దేవాలయంలో ఉగాది పంచాంగ శ్రవణానికి ఆహ్వానం**



**వరంగల్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థాన పంచాంగాన్ని బుధవారం దేవస్థాన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, ఎక్స్-అఫీషియో ధర్మకర్త శ్రీ పార్నంది నర్సింహమూర్తి పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ముఖ్య అర్చకులు చెప్పల వెంకట నాగరాజ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది. తెలంగాణ జ్యోతిష పండితులలో "వరంగల్ బ్రదర్స్"గా ప్రసిద్ధి చెందిన బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ సిద్ధాంతి, శాయికృష్ణ సిద్ధాంతి సోదరులు సిద్ధం చేసిన ఈ పంచాంగం తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ విశేషాలతో సమగ్రంగా రూపొందించబడింది. 13-07-2025న హైదరాబాద్‌లోని శ్రీ పుష్పగిరి పీఠంలో నిర్వహించిన తెలంగాణ విద్వత్ సభ సమావేశంలో సూర్య సిద్ధాంత (పూర్వ సిద్ధాంత) రీత్యా ఈ పంచాంగానికి శాస్త్రీయమైనదిగా తెలంగాణ జ్యోతిష పండితుల ఆమోదం లభించడం వరంగల్ నగరానికి గర్వకారణమని ఆలయ ప్రధానార్చకులు తెలిపారు. పంచాంగంలో సూచించిన శుభముహూర్తాలు, గ్రహగోచారాలు, దేశ-రాష్ట్ర ఫలితాలు, వర్ష సూచనలు మరియు పండుగల తిథి నిర్ణయాలు ధర్మశాస్త్రబద్ధంగా నిర్ణయించబడినట్లు అర్చకులు పేర్కొన్నారు. పరాభవ నామ సంవత్సరంలో భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించుకునేందుకు ఈ పంచాంగం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. సిద్ధాంతి సోదరుల కృషిని ధర్మకర్తలు అభినందించి సత్కరించారు. ఇదిలా ఉండగా, పంచాంగ శ్రవణ కార్యక్రమం 19-03-2026 గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా సాయంత్రం 7 గంటలకు శ్రీ భద్రకాళి దేవాలయంలో బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ సిద్ధాంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పంచాంగ శ్రవణం చేయాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒకే రోజు రెండు సురక్షిత ప్రసవాలు

**వైద్యుల సాహసంతో తల్లి-శిశువులు క్షేమం**

**కమలాపూర్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఒకే రోజు రెండు సురక్షిత ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మద్రిపల్లి గూడెం, గోపాల్ పూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు గర్భిణీలు పురిటి నొప్పులతో ఆసుపత్రికి చేరుకోగా, గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ రమ్య పర్యవేక్షణలో సిజేరియన్ శస్త్రచికిత్సలు చేపట్టారు. ఈ శస్త్రచికిత్సల ద్వారా ఒక గర్భిణికి మగబిడ్డ, మరొక గర్భిణికి ఆడబిడ్డ జన్మించారు. ఇద్దరు తల్లులు, శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రత్యేకంగా, ఒక గర్భిణీ స్త్రీ జన్యుపరమైన కంటి చూపు లోపాలతో బాధపడుతున్నప్పటికీ, ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి అత్యంత జాగ్రత్తగా సిజేరియన్ శస్త్రచికిత్స చేశారు. వైద్య బృందం సాహసోపేతంగా వ్యవహరించి తల్లి--శిశువుల ప్రాణాలను కాపాడింది. పుట్టిన పాపకు ఎలాంటి జన్యు లోపాలు లేవని వైద్యులు స్పష్టం చేశారు. ప్రస్తుతం శిశువు పూర్తిగా సురక్షితంగా ఉందని తెలిపారు. ఈ విజయవంతమైన ప్రసవాలతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ సంఘటన మరోసారి రుజువు చేసిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య బృందం సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ రెండు ప్రసవాలు సాఫల్యంగా పూర్తయ్యాయని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

## అంబాల శ్రీ సాంబమూర్తి స్వామి శివాలయ పునర్నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**రూ.50 లక్షల నిధుల విడుదలకు కమిషనర్ హామీ**



**హైద్రాబాద్, 11 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని శ్రీ సాంబమూర్తి స్వామి శివాలయ పునర్నిర్మాణ పనులకు కీలక ముందడుగు పడింది. ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి సంబంధిత ప్రణాళికలు, లైన్ అంచనాలు సిద్ధం చేసి రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు సమర్పించగా, రూ.50 లక్షల నిధుల విడుదలకు సానుకూల హామీ లభించింది. తేదీ 10/03/2026న వరంగల్ దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శివాలయ పునర్నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు హైదరాబాదులోని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలిసి దేవాలయానికి సంబంధించిన మ్యాప్ (బ్లూ ప్రింట్), సాంకేతిక ప్రణాళికలు మరియు వ్యయ అంచనాలను సమగ్రంగా సమర్పించారు. ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులకు సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయం నిర్ణయించబడినట్లు వివరించారు. దేవాలయం ఎండోమెంట్స్ చట్టం 30/1987లోని సెక్షన్ 43 కింద నమోదు చేయబడినదిగా అధికారులు పేర్కొన్నారు. దేవాలయ దినసరి నిర్వహణ బాధ్యతలను మేనేజింగ్ ట్రస్టీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ఎండోమెంట్స్ విభాగానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రణాళికలు, లైన్ అంచనాలను సిద్ధం చేసి అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ద్వారా రాష్ట్ర కమిషనర్‌కు పంపించారు. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన రూ.50 లక్షల నిధులను త్వరలోనే విడుదల చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సాంకేతిక అనుమతికి సంబంధించిన ప్రక్రియ కూడా వేగంగా పూర్తిచేయాలని అధికారులు సూచించినట్లు సమాచారం. ఈ సమావేశంలో శివాలయ పునర్నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు జక్కు మధుకృష్ణ, అంకతి వెంకటేశ్వర్లు, బోయిని హనుమాన్ ప్రసాద్ మరియు దూలం నిరంజన్ పాల్గొన్నారు. వారు దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారం కోరుతూ సమగ్ర నివేదికను అందజేశారు. అంబాల గ్రామ ప్రజలు ఈ పరిణామాన్ని హర్షిస్తూ, ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించబడుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అభివృద్ధితో గ్రామానికి మరింత ఆధ్యాత్మిక, సామాజిక ప్రాధాన్యం పెరుగుతుందని స్థానికులు భావిస్తున్నారు.

## లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.16,100 జరిమానా విధింపు

**వరంగల్, 11 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఒక వాహనదారునికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజ్ నిధి రూ.1,000 జరిమానా విధించారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ 14 మంది వాహనదారులకు మొత్తం రూ.15,100 జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని కోర్టు కఠినంగా వ్యవహరించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. వివరాలను ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సుజాత, వరంగల్ ట్రాఫిక్ పీఎస్ వెల్లడించారు.

# రూసా 'లుక'లుకలు

**గత సెప్టెంబర్ లో కొనాల్సిన కంప్యూటర్లు నేడెందుకుకొన్నారు**
**రూసా ప్రాజెక్టు సొమ్ము దేనికోసం ఖర్చు చేస్తున్నారు**
**సెమినార్ల కోసం రూసా ఫండ్స్ ఖర్చు చేశారన్నది ఎంత నిజం**
**కోట్ల రూపాయల సొమ్ములో నిజాయితీగా పరిశోదనకు వాడిందెంత**
**రూసా పరిశోధకుల ఎంపిక ఏ ప్రాతిపదికన జరిగింది**
**ప్రాజెక్టుల పరిశోధన కోసం కొనుగోలు చేసిన పరికరాల లెక్కెంత**
**సైన్స్ ఇంజనీరింగ్ ఫార్మసీలలో పలు అవినీతిలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి**
**సూపర్వైజర్ల ఇష్ట రాజ్యాలకు బలైపోతున్న రూసా ప్రాజెక్ట్ పరిశోధకులు**




**హైదరాబాద్-11 జై భీమ్ డెస్క్:-**

2014 తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇప్పటివరకు రోసా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అని గమనించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి రూసా ప్రాజెక్టుకు సంబంధించిన విలువైన సోమ్మును విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి కృషిచేసి విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలకు రూసా ప్రాజెక్టు పరిశోధనలు ప్రారంభించి కొనసాగించడం జరిగింది.ప్రాథమికంగా విశ్వవిద్యాలయానికి రూసా ఫండ్ ఎంత మొత్తంలో వచ్చిందన్నది లెక్కకు రావాల్సి ఉంది.ఆచార్యులను ప్రాజెక్టులకు అవసరమైన బుక్స్ కోసం గాని పరికరాల కోసం గాని రూసా డబ్బులు మాత్రం ఇవ్వకుండా వాళ్లని ముందస్తుగా డబ్బులు చెల్లించి బుక్స్ గాని పరిశోధనకు చెందిన పరికరాలను గాని కొనుక్కోండి అంటూ చెప్పడం మూలంగా ప్రతి ఒక్కరు వాళ్ళ వాళ్ళ పేరు మీద బిల్లులు తీసుకొని పంపించినట్లుగా విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.అసలు కైతే పరికరాలు పుస్తకాలు లేకుండా పరిశోధన నిజంగా కొనసాగించారా నామ మాత్రమే కొనసాగించారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.మొత్తం మీదుగా సంవత్సరం నర ప్రాజెక్టులను 9 నెలల గడువులోనే పూర్తి చేయడం వలన పరిశోధన నామమాత్రంగానే సాగిందని బలంగా విశ్వసించడమైనది. వివిధ భాగాలకు సెప్టెంబర్ 2025 లోపే కంప్యూటర్స్ కొనివ్వాల్సి ఉంటుండగా వాటిని ఆలస్యం చేస్తూ 11 మార్చ్ 2026న ఐ5,ఐ7,ఐ9 కంప్యూటర్స్ కొనుగోలు చేసి ఎంతో విలువైన రూసా సొమ్మును హద్దు మీరు ఖర్చు చేసినట్లుగా కాల పరిమితి తెలియజేస్తుంది.సెప్టెంబర్ కి ఇప్పటికీ కంప్యూటర్ల విలువలు ఎంతో పెరిగి ఉంటుండగా ఎక్కువ శాతం పెరిగాక కంప్యూటర్లు ఎందుకు కొనుగోలు చేశారన్నది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది అదేవిధంగా కంప్యూటర్లు ఆలస్యంగా కొనుగోలు చేయగా రూసా ప్రాజెక్టు పరిశోధన ఇంకొక 20 రోజులలో పూర్తవుతున్న సందర్భంగా పరికరాలు లేకుండా బుక్స్ లేకుండా ఇంతకాలం పరిశోధన ఎలా కొనసాగించారో వెలుగులోకి రావాల్సి ఉంది.రూసా పేరు మీద కాకతీయ విశ్వవిద్యాలయానికి వచ్చిన పైసలు విభాగాల మౌలిక సమస్యలు పరిష్కారం చేయడానికి ఉపయోగించకుండా సెమినార్లలో వాళ్లకు నచ్చిన వ్యక్తులకు సెమినార్ లకు కేటాయించడం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.

**పరిశీలించవలసిన ప్రదాన అంషాలు**

రూసా ప్రాజెక్టు పరిశోధన కోసం అర్హులైన పరిశోధకుల విద్యార్థుల ఎంపిక ఏ విధంగా జరిగిందో వెలుగులోనికి రావాల్సి ఉంది. సెప్టెంబర్లో కొనాల్సిన కంప్యూటర్లు ఇప్పుడు ఎందుకు కొన్నారు. రూసా ప్రాజెక్టు సంబంధించిన అమౌంట్ ఏ సూపర్వైజర్ కు ఎంతెంత కేటాయించబడినది.

**పరిశోధక బుక్స్ పరిశోధక**

పరికరాలు నిజంగా కొన్నారా సాధారణ బిల్లులు చూపించారా. ఆగమేఘాల మీద జరుగుతున్న సెమినార్స్ కోసం రూసా ఫండ్స్ ఎందుకు కర్చు చేశారు.? బుక్స్ కోసం పరికరాల కోసం కేటాయించిన డబ్బుకు జీఎస్టీ బిల్లులను పొందుపరిచారా. చివరి 20 దినాల్లో రూసా ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంటుండగా చివరి దశలో సొమ్మును ఎక్కువగా ఎందుకు కర్చు చేస్తున్నారు. పరిశోధక వస్తువుల సమకూర్పుకు టెండర్లను ఎలా పిలిచారు. తక్కువ డబ్బుతో కొనాల్సిన కంప్యూటర్లు ఎక్కువ డబ్బు పెట్టి ఎందుకు కొన్నారు. రూసా ప్రాజెక్టు నిర్మాణాల్లో కొనుగోలు చేసిన పరికరాలు జీఎస్టీ బిల్లుతో పొందుపరుస్తున్నారా నార్మల్ బిల్స్ తో పొందుకోస్తున్నారా.

**కంప్యూటర్స్ కొనుగోలు చేసిన ఆధారాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్లో పొందుపరచాలి**

ఈ విధంగా ఫమనించగా విభాగాల ప్రాజెక్టుల పరిశోధన అభివృద్ధి కోసం కాకుండా సెమినార్స్ కోసం టెండర్ల పని కోసం నెట్ కోసం మిగతా ఇతర అవసరాల కోసం రూసా ఫండును ఎలా ఉపయోగించారో బయటకు రావాల్సిందే.

## నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు

**కేటీఆర్ వ్యాఖ్యలకు దానం కౌంటర్**
**పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో దానంకు క్లీన్ చిట్**
**తాను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎప్పుడూ పని చేయలేదన్న దానం**
**పార్టీ విప్‌ను కూడా ఉల్లంఘించలేదని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు రాజకీయ దుమారం రేపుతున్న వేళ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇవ్వడంపై స్పందిస్తూ, తాను ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి పదవి పోయిందని కేసీఆర్ కంటే కేటీఆరే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పదవి తమ ఆస్తి అని కొందరు భ్రమపడుతున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత ప్రయత్నించినా సీఎంను డీమోరలైజ్ చేయడం వారి వల్ల కాదు" అని దానం ఎద్దేవా చేశారు. అసలు నిన్న జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి తనను ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. తాను కేవలం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశానని, ఎక్కడా అధికారికంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని దానం వెల్లడించారు. శాసనసభలో పార్టీ విప్‌ను ఎప్పుడూ ఉల్లంఘించలేదని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని గుర్తు చేశారు. ఒకవేళ స్పీకర్ తీర్పు తనకు వ్యతిరేకంగా వచ్చినా, యుద్ధ రంగం నుండి వచ్చిన వాడిలా ఉప ఎన్నికల్లో గెలిచి చూపేవాడినని ధీమా వ్యక్తం చేశారు. తాను సికింద్రాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి బీఆర్ఎస్, బీజేపీల అపవిత్ర కలయికే కారణమని ఆయన ఆరోపించారు. ఒకవేళ తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు. ఖైరతాబాద్ ప్రజల సైనికుడిగా పనిచేస్తానని, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ ఆశించినట్టే ఫలితాలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రతిపక్షాలు సీఎంపై బురద చల్లుతున్నాయని మండిపడ్డారు.

## గ్యాస్ కష్టాలు.. కట్టెల పొయ్యిపై కష్టపడుతున్న 'పిస్తా హౌస్'!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నగరంలోని హోటళ్లలో ప్రస్తుతం ఎల్పీజీ కొరత ఏర్పడింది. గల్ఫ్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరా దెబ్బతినడంతో కేంద్రం కమర్షియల్ సిలిండర్ల సరఫరాపై ఆంక్షలు విధించింది. దీనివల్ల నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు గ్యాస్ దొరకక అల్లాడుతున్నాయి. రంజాన్ మాసం కావడంతో హైదరాబాద్‌కే ప్రత్యేకమైన 'హలీం' మెనూ నుంచి తొలగించకుండా ఉండేందుకు ప్రముఖ రెస్టారెంట్ 'పిస్తా హౌస్' సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది.

## బీఆర్ఎస్‌లోనే ఉన్నాం కానీ నాయకత్వానికి దూరంగా ఉన్నాం: కడియం శ్రీహరి

**స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడిన కడియం శ్రీహరి**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదన్న శ్రీహరి**
**సభలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదన్న శ్రీహరి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, కానీ ఆ పార్టీ నాయకత్వానికి దూరంగా ఉన్నామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పును స్వాగతిస్తున్నానని అన్నారు. తమకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని వెల్లడించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడూ ప్రజల ముందుకు వచ్చి పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడలేదని తెలిపారు. శాసన సభలో మేం ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నప్పటికీ, నాయకత్వానికి మాత్రమే దూరంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తీసుకున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే ఎక్కువగా కేసీఆర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫిరాయింపుల విషయంలో గతంలో తప్పు చేశానని కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడటంతో పాటు కొందరిని మంత్రులుగా కూడా చేశారని తెలిపారు. తాము పార్టీని ఫిరాయించింది నిజమే అయితే బీఆర్ఎస్ పార్టీ తమకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పార్టీ పరంగా కూడా తమపై ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. మా వేతనం నుంచి ప్రతి నెల రూ.5 వేలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి జమ అవుతున్నాయని వెల్లడించారు.

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్


**ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్**
**కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు**
**ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు.

### గ్లాసులో మునిగిన జీవితం..
## కన్నీళ్లలో మిగిలిన కుటుంబం

**తాగుడు అలవాటు తీసుకున్న ప్రాణం...**
**ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు చీకట్లో.. ప్రత్యేక ఫీచర్ కథనం**



ఒక ఇంట్లో ఒకప్పుడు నవ్వులు ఉండేవి. సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వచ్చేటప్పుడు పిల్లలు తండ్రి కోసం గుమ్మం దగ్గర ఎదురు చూసేవారు. భార్య చేతిలో చాయ్ కప్పు, పిల్లల చేతిలో పుస్తకాలు... సాధారణ మధ్యతరగతి కుటుంబం జీవితం అలా నడుస్తుండేది. కానీ ఒక అలవాటు ఆ ఇంటి ఆనందాన్ని నెమ్మదిగా మింగేసింది. అది తాగుడు. మొదట్లో అది చిన్న సరదాగా మొదలైంది. స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు తాగడం. "ఏముంది... కొంచెమే కదా" అనే మాటలతో మొదలైన ఆ అలవాటు కొద్ది కాలంలోనే అతని జీవితాన్ని పూర్తిగా కట్టిపడేసింది. రోజులు గడిచేకొద్దీ తాగుడు పెరిగింది. ఇంటి ఖర్చులు తగ్గాయి... గొడవలు పెరిగాయి. భార్య ఎంత చెప్పినా, పిల్లలు ఎంత ఏడ్చినా... ఆ గ్లాసు మాత్రం అతని చేతిలో నుంచి జారిపోలేదు. భార్య కన్నీళ్లు...

పిల్లల అమాయకపు ఎదురుచూపు

ప్రతి రాత్రి తాగి ఇంటికి వచ్చే భర్తను చూసి భార్య గుండె మండిపోయేది.

"ఇంకా తాగొద్దు... పిల్లల గురించి ఆలోచించు" అని వేడుకునేది.

కానీ మద్యం మత్తులో ఉన్న అతనికి ఆ మాటలు వినిపించేవి కాదు.

పిల్లలు మాత్రం తండ్రి దగ్గరకు వచ్చి అమాయకంగా అడిగేవారు --

"నాన్నా... రేపు నాతో స్కూల్‌కు వస్తావా?"

ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగా పడుకునే తండ్రి... మరుసటి రోజు మళ్లీ అదే జీవితం.

ఒక రోజు... అన్నీ ముగిసిపోయాయి

అలా సంవత్సరాలు గడిచాయి.

తాగుడు అతని శరీరాన్ని నెమ్మదిగా కృశింపజేసింది.

ఒక రోజు అకస్మాత్తుగా అతని ప్రాణం పోయింది. ఆ ఇంట్లో ఒక్కసారిగా నిశ్శబ్దం నెలకొంది. ఇప్పుడు ఆ గుమ్మం దగ్గర తండ్రి కోసం ఎదురు చూసే పిల్లలకు ఒక నిజం అర్థం కావడం లేదు.

"నాన్న ఎప్పుడు వస్తాడు?" అని అడిగే చిన్నారి ప్రశ్నకు తల్లి దగ్గర సమాధానం లేదు.

ఒంటరిగా మారిన తల్లి

భర్తను కోల్పోయిన బాధ ఒకవైపు...

ఇద్దరు చిన్నారులను ఒంటరిగా పెంచాల్సిన బాధ్యత మరోవైపు.

ఆమె గుండెల్లో మిగిలింది బాధ మాత్రమే. ఇంకా సమాజం చూపే చూపులు మరో గాయం.

"తాగుడుతో చనిపోయాడు" అన్న మాట తిరుగుతూనే ఉంటుంది.

ఆ మాటలు ప్రతి రోజూ ఆమె మనసును మళ్లీ మళ్లీ గాయపరుస్తాయి.

చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

తండ్రి అండ లేకుండా పెరుగుతున్న ఆ ఇద్దరు పిల్లలకు జీవితం ఇప్పుడే కఠినంగా మారింది. వాళ్లకు తండ్రి అంటే ఏమిటో... అతని ప్రేమ ఎంత గొప్పదో... ఇక కథలలో మాత్రమే వినిపించే విషయం. వాళ్ల చిన్న మనసుల్లో మాత్రం ఒకే ప్రశ్న --


"మా నాన్న ఎందుకు వెళ్లిపోయాడు?"

సమాజానికి ఒక గట్టిన సందేశం

తాగుడు అలవాటు ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాదు... అతని కుటుంబాన్ని కూడా నాశనం చేస్తుంది.

ఒక మనిషి బలహీనత వల్ల భార్య జీవితాంతం బాధ పడాల్సి వస్తుంది... పిల్లలు తండ్రి ప్రేమ లేకుండా పెరగాల్సి వస్తుంది.

ఒక గ్లాసు మద్యం వెనుక ఎంతటి కుటుంబాల కన్నీళ్లు దాగి ఉంటాయో చాలా మందికి తెలియదు.



తాగుడు ఆనందం కాదు... అది ఒక కుటుంబాన్ని ముంచే అలవాటు.

ఇలాంటి కథలు మళ్లీ మళ్లీ పుట్టకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

**హన్మకొండ శ్రీకాంత్-**
**9849309291**

## కావూరి సాంబశివరావు కన్నుమూత..

**ముగిసిన రాజకీయ దిగ్గజం ప్రస్థానం**
**హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కావూరి కన్నుమూత**
**కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న 82 ఏళ్ల కావూరి**
**ఐదు సార్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన రాజకీయ దిగ్గజం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలుగు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ ఉదయం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు అధికారికంగా ధృవీకరించారు. 1943లో జన్మించిన కావూరి సాంబశివరావు వరంగల్ నిట్ (అప్పట్లో ఆర్ఈసీ) నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందారు. రాజకీయాలపై మక్కువతో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, అంచెలంచెలుగా ఎదిగారు. మొత్తం ఐదుసార్లు ఎంపీగా గెలుపొందిన కావూరి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర జౌళిశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కావూరి రాజకీయ ప్రస్థానం లోక్‌సభలో అప్రతిహతంగా సాగింది. 8, 9, 12, 14, 15వ లోక్‌సభలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. 1984, 1989, 1998లో మచిలీపట్నం నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందగా, ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వరకు కాంగ్రెస్‌లో అత్యంత ప్రభావవంతమైన నేతగా ఉన్న ఆయన, 2014 తర్వాత బీజేపీలో చేరారు. అయితే గత దశాబ్ద కాలంగా ఆయన రాజకీయాలకు కొంత దూరంగా ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. కావూరి సాంబశివరావుకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విశాఖపట్నం ఎంపీ, నందమూరి బాలకృష్ణ చిన్నల్లుడు అయిన శ్రీ భరత్... కావూరి సాంబశివరావుకు స్వయానా మనవడు (కుమార్తె కుమారుడు). కావూరి మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా



# ప్రతి గాయం ఒక సంతకమే.. ఇన్‌స్టాలో మంచు మనోజ్ స్ఫూర్తిదాయక పోస్ట్

**డేవిడ్ రెడ్డి' సినిమా కోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్న మంచు మనోజ్**
**సాకులు చెప్పకుండా కఠినంగా శ్రమిస్తున్నట్టు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్**
**హనుమ రెడ్డి దర్శకత్వంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా చిత్రం**
**హీరోయిన్‌గా ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా**

నటుడు మంచు మనోజ్ తన రాబోయే చిత్రం 'డేవిడ్ రెడ్డి' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గత మూడు వారాలుగా జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ, తన పాత్రకు అవసరమైన ఫిజిక్‌ను సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన పట్టుదల గురించి వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. "మూడు వారాల క్రితం ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇక సౌకర్యానికి తావు లేదు. సాకులు చెప్పడం లేదు. సోమవారం నుంచి మొదలుపెడదాం అనే ఆలోచన లేదు. మళ్లీ రియల్ స్టంట్స్ మోడ్‌లోకి వచ్చేశాను" అని మనోజ్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రాశాడు. యాక్షన్ సినిమాల్లో నటించడం సాధ్యం కాదని, ప్రతి దెబ్బ, ప్రతి పతనం నిజంగానే ఉండాలని ఆయన పేర్కొన్నాడు. "శరీరమే మన నైపుణ్యం అయినప్పుడు, షార్ట్‌కట్‌లు ఆత్మద్రోహంతో సమానం. ప్రతి గాయం ఒక సంతకం" అని ఆయన వ్యాఖ్యానించాడు. బాక్సింగ్ దిగ్గజం మహమ్మద్ అలీ మాటలను గుర్తుచేస్తూ "అసలైన పోరాటం లైట్ల వెలుగులో కాదు, జిమ్ లోనే! ఎవరూ చూడని జిమ్‌లోనే గెలుస్తాం లేదా ఓడిపోతాం" అని మనోజ్ పేర్కొన్నాడు. ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, కానీ 21 రోజుల క్రితం ఉన్న మనిషిని ఇప్పుడు కాదని, ప్రస్తుతానికి ఇది చాలని ఆయన తెలిపాడు. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రంలో ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో ఆమె 'క్లారా విట్మోర్' అనే పాత్రలో కనిపించనుంది. పాన్-ఇండియా స్థాయిలో వస్తున్న ఈ చిత్రంలోకి ఆమెకు మనోజ్ సాదర స్వాగతం పలికాడు.

# 'కపుల్ ఫ్రెండ్లీ'.. ఓటీటీలోకి వచ్చేస్తోంది!

**ఓటీటీలోకి వచ్చేస్తున్న 'కపుల్ ఫ్రెండ్లీ' రొమాంటిక్ డ్రామా**
**మార్చి 13 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్**
**సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన చిత్రం**
**ఉద్యోగాల వేటలో ఉన్న యువతీ యువకుల సహజీవనం కథ**
**ప్రేమికుల రోజున విడుదలై ఆకట్టుకున్న యూత్‌ఫుల్ మూవీ**



యువ హీరో సంతోష్ శోభన్, మాజీ మిస్ ఇండియా మానస వారణాసి జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'కపుల్ ఫ్రెండ్లీ' ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ప్రేమికుల రోజు కానుకగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మార్చి 13 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ భాషలోనూ ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్, నగరాల్లో ఉద్యోగాల కోసం కష్టపడుతున్న యువతరం జీవితాలను, వారి మధ్య చిగురించే ప్రేమను సహజంగా ఆవిష్కరించింది. థియేటర్లలో యువతను బాగా ఆకట్టుకున్న ఈ సినిమా కథాంశం ఆసక్తికరంగా సాగుతుంది. నేటితరం యువత ఎదుర్కొంటున్న కెరీర్ సమస్యలు, ప్రేమ, సహజీవనం వంటి అంశాల చుట్టూ అల్లుకున్న కథ ఇది. చెన్నైలో ఇంటీరియర్ డిజైనర్‌గా స్థిరపడాలనుకునే శివ (సంతోష్ శోభన్), ఐటీ ఉద్యోగం కోసం ప్రయత్నించే మిత్ర (మానస వారణాసి) తమ లక్ష్యాల కోసం పోరాడుతుంటారు. అవకాశాలు రాక ఇబ్బంది పడుతున్న సమయంలో వీరిద్దరూ కలుస్తారు. ఒకే రకమైన లక్ష్యాలు, సమస్యలతో సతమతమవుతున్న శివ, మిత్ర అనుకోని పరిస్థితుల్లో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సి వస్తుంది. పెళ్లి కాకుండానే వారి మధ్య మొదలైన ఈ సహజీవనం ఎలాంటి మలుపులు తీసుకుంది? వారిద్దరి మధ్య ప్రేమ ఎలా పుట్టింది? ఉద్యోగాల వేటలో వారు పడిన కష్టాలు ఫలించాయా? చివరికి వారి ప్రేమకథ సుఖాంతం అయిందా లేదా? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా సాగుతుంది



# పవన్‌నే మెప్పించిన 'ఫీమేల్ ఓజీ'

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా నాన్‌చాక్‌తో ఆయన చేసే విన్యాసాలకు అభిమానులు ఫిదా అవుతారు. అయితే, ఇప్పుడు ఆయన నటించిన 'ఓజీ' చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటి శ్రీయా రెడ్డి తన యుద్ధ విద్యల నైపుణ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆమె ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆమెను 'ఫీమేల్ ఓజీ' అంటూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఒక పాత్ర కోసం ఎంతైనా కష్టపడే తత్వం శ్రీయా రెడ్డి సొంతం. కేవలం నటనకే పరిమితం కాకుండా అత్యంత కఠినమైన ప్రాచీన యుద్ధ విద్య కలరిపయట్టులో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ విద్యలో అత్యంత ప్రమాదకరమైన ఆయుధంగా భావించే 'ఉరిమి'ని అలవోకగా తిప్పుతూ ఆమె చేస్తున్న విన్యాసాలు చూసి అందరూ అబ్బురపడుతున్నారు. ఆమె వేగం, ఏకాగ్రత చూస్తుంటే నిజంగానే ఓ యుద్ధ వీరనారిలా కనిపిస్తోం దని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె అంకితభావం, నటన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌ను సైతం ఎంతగానో ఆకట్టుకున్నా యని తెలుస్తోంది. షూటింగ్ సమయంలో శ్రీయా రెడ్డి పనితీరును గమనించిన పవన్, ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారని సమాచారం. భవిష్య త్తులో మరోసారి కలిసి పనిచేయాలని ఉందని ఆయన చెప్పినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణంగా తన సహనటుల గురించి పవన్ బహిరంగంగా మెచ్చుకోవడం చాలా అరుదని, అలాంటిది శ్రీయా రెడ్డిని ప్రశంసించడం ఆమె ప్రతిభకు నిదర్శనమని అభిమానులు అంటున్నారు. శ్రీయా రెడ్డి కెరీర్‌ను పరిశీలిస్తే.. ఆమె ఎప్పుడూ విభిన్నమైన పాత్రలనే ఎంచుకున్నారు. 'పొగరు' సినిమాలో ఆమె పోషించిన నెగెటివ్ షేడ్ ఉన్న పాత్ర ఇప్పటికీ చాలా మందికి గుర్తుంటుంది. ఇటీవల 'సుఝల్' వెబ్ సిరీస్‌లోనూ తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రభాస్ నటించిన 'సలార్ పార్ట్ 1'లో రాధా రమ అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్ 'సలార్ 2: శౌర్యాంగ పర్వం'లో కూడా ఆమె కీలక పాత్రలో నటించనున్నారు. వరుసగా తెలుగు, తమిళ భాషల్లో అవకాశాలు అందుకుంటూ శ్రీయా రెడ్డి కెరీర్‌లో దూసుకుపోతున్నారు.